
నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 03, ఫిబ్రవరి 2025 16 పేజీలు






# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

2వ పేజీలో...



# పెద్దగట్టులో.. దిష్టిపూజ ప్రారంభం

## ఆలయానికి చేరుకున్న దేవర పెట్టె

2 లో..

శ్రీ లింగమంతుల స్వామి జాతరలో భాగంగా ఆదివారం రాత్రి దిష్టి పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శనివారం రాత్రి దేవర పెట్టే కేసారం గ్రామానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పలువురు దేవర పెట్టెకు ఘన స్వాగతం పలికారు. బ్యాండ్ మేళంతో ఊరేగింపుగా చీకటాయపాలెం నుండి కేసారం గ్రామానికి తీసుకొచ్చారు. యాదవ వంశస్థులు స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. ఆదివారం రాత్రి దిష్టి పూజ కార్యక్రమం అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవతా మూర్తులతో నిండి ఉన్న దేవరపెట్టెను మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చీకటాయపాలెం నుండి సూర్యాపేట మండలం కేసారం గ్రామానికి శనివారం రాత్రి తీసుకొచ్చారు. ఆదివారం రాత్రి దేవర పెట్టెను పెద్దగట్టుకు తీసుకొచ్చారు. గజ్జల చప్పుడు చేస్తూ ఓలింగ ఓలింగా నామస్మరణతో ఊరేగింపుగా మెంత బోయిన తండా, మట్ట వంశీయుల సమక్షంలో 9 కిలోమీటర్ల దూరంలోని పెద్దగట్టుకు దేవరపెట్టెను తీసుకొచ్చారు. దిష్టి పూజ సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈనెల 16 నుండి 20 వరకు జరిగే జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గాను దిష్టిపూజ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి బలిహరణ కార్యక్రమం చేపట్టారు.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

తల్లి పిల్ల గొర్రెను స్వామివారికి బలిచ్చారు. బలి ఇచ్చిన గొర్రె మాంసంతో నేడు ఆహారాన్ని తయారుచేసి భక్తులకు పెడతారు. ఆ తర్వాత దిష్టి పూజా కార్యక్రమం ముగిసినట్లుగా ప్రకటిస్తారు. నేటి సాయంత్రం దేవరపెట్టెను తిరిగి కేసారం గ్రామానికి తరలిస్తారు. జాతర ప్రారంభం రోజున దేవరపెట్టెను పెద్దగట్టుకు బ్యాండ్ మేళాలతో ఊరేగింపుగా తీసుకొస్తారు. దిష్టి పూజా విజయవంతానికై పెద్దగట్టు ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పాలేబోయిన నరసయ్య యాదవ్ పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు

- ఈనెల 16 నుండి 20 వరకు పెద్దగట్టు జాతర
- తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర ఏర్పాట్ల నిమిత్తం రూ.5 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- దిష్టి పూజకు భారీ బందోబస్తు

# పర్సన్ ఇన్‌చార్జిలా.. ప్రత్యేక అధికారులా?

- ఫిబ్రవరి 15తో ముగియనున్న డీసీసీబీ, డీసీఎంఎస్, పీఏసీఎస్‌ల పదవీకాలం
- ఆశావాహుల్లో టెన్షన్ .. టెన్షన్
- అధికారుల్లో కనిపించని ఎన్నికల వాతావరణం

భువనగిరి, ప్రభాతవార్త :

సహకార సంఘాల ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపించడం లేదు. ఫిబ్రవరి 15,2020న ఎన్నికైన డీసీసీబీ, డీసీఎంఎస్, పీఏసీఎస్‌ల పాలకవర్గం గడువు ఫిబ్రవరి 15తో ముగియనున్నది. మరో 13 రోజుల్లో పదవికాలం ముగుస్తున్నా అందుకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లు కనిపించకపోతుండడంతో ఇప్పట్లో సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపించడం లేదు. ఫలితంగా పీఏసీఎస్‌లకు పర్సన్ ఇంచార్జ్‌లా,

2 లో..






2 లో..

# శివ శివ శంభో అంటూ మార్మోగిన పురవీధులు

- శోభాయమానంగా రామలింగేశ్వరుడి నగరోత్సవం
- ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవములను పురస్కరించుకుని స్వామి వారి నగరోత్సవం నల్గొండ పురవీధులలో ఆదివారం శోభాయమానంగా జరిగింది. జిల్లా కేంద్రంలోని రామాలయం ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో స్వామి,అమ్మవార్లను ఆశీనులను చేసి ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై నగరోత్సవాన్ని ప్రారంభించారు.ప్రత్యేకమైన వాహనంలో స్వామి

# పెద్దగట్టులో దిష్టి పూజ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. పెద్దగట్టు జాతర సందర్భంగా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒక డీఎస్పీ, ఇద్దరు సిఐలు, 11 మంది ఎస్ఐలు సుమారు వందమంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయించారు. ప్రశాంత వాతావరణంలో దిష్టి పూజ కార్యక్రమం జరిగేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈనెల 16 నుండి ప్రారంభమయ్యే పెద్దగట్టు జాతరకు రాష్ట్ర ప్రభుత్వము ఐదు కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ఆలయ ప్రాంగణంలో పరిసరాల్లో సౌకర్యాలు కల్పించే నిమిత్తం నిధులు మంజూరు చేసింది. తాగునీటి సౌకర్యము మరుగుదొడ్లు గుట్టపైకి దారితోపాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి గతంలో కంటే ప్రస్తుతము జాతరకు ఎక్కువగా నిధులు మంజూరు చేయించారు. దీంతో రానున్న పది రోజుల్లో జాతర సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే వలు టెండర్లు సూర్యాపేట మున్సిపాలిటీ అధికారులు పూర్తి చేశారు. దుకాణాల ఏర్పాటుకు సంబంధించి టెండర్లు ఖరారు చేశారు. ఐదు కోట్ల నిధులు మంజూరు కావడంతో మిగిలిన ఏర్పాట్లు చేసే పనిలో అధికారులు ఉన్నారు. దిష్టి పూజలో భాగంగా సాంప్రదాయ పూజలతో దేవరపెట్టె లింగమంతుల స్వామి ఆలయానికి తరలించారు. దిష్టి గంప ను తయారు చేసి దేవరపెట్టెతో సహ ఆలయానికి తీసుకొచ్చారు. ఆలయ ప్రాంగణంలో దేవరపెట్టె దించగానే లింగమంతుల స్వామి, మాణిక్యమ్మ వసుదేవుడు, దేవకి శ్రీకృష్ణుడు బ్రహ్మ గంగాదేవి నాగదేవత పులి గుర్రం నంది ఏడుగురు రాజులు తో కూడిన 33 ఉత్సవ విగ్రహాలను ముందుగా పూజలు చేశారు. యాదవులు దృష్టిగంపతో గట్టుకు చేరుకొని దేవతల ముందు పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి నిమ్మకాయలతో దిష్టి తొలగించారు. కేసారం నుండి దిష్టి గంపతో తీసుకొచ్చిన బియ్యాన్ని మెంత బోయిన మున్నా వంశస్తులు రెండు బోనాలుగా వండారు. నైవేద్యానికి పెరుగు కలిపి రెండు రాశులుగా పోసి వాటిపై జ్యోతి వెలిగించారు. సాంప్రదాయం ప్రకారం గొర్లవారికి ముందుగా బొట్టు అప్పగించి రాజులైన మున్నా పూజారులైన మెంతబోయిన యాదవ వంశస్తులు ఒకరికొకరు బొట్టు కంకణము దిష్టి ముద్దలను పంచుకున్నారు. ఈ సందర్భంగా బై కానులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కృపకు పాత్రులవుతారు. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్పల్లిలో యాదవుల కుల దైవంగా పేరొందింది లింగమంతుల జాతర. తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్క సారలమ్మ జాతర తర్వాత రెండవ అతిపెద్ద జాతరగా లింగమంతుల స్వామి జాతర గుర్తింపు పొందింది. ఐదారు రాష్ట్రాల నుండి భక్తులు ఈ జాతరకు వస్తారు. ఒకరోజు ముందుగానే జాతరకు చేరుకుంటారు. రెండు సంవత్సరాల ఒకసారి ఈ జాతర జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ చత్తీస్గఢ్ ఒరిస్సా రాష్ట్రాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు ఈ జాతరకు తరలివస్తారు. ఐదు రోజులు జాతర జరుగుతుంది. జాతరకు సుమారు 200 సంవత్సరాల చరిత్ర ఉంది. రాష్ట్ర కూట వంశానికి చెందిన ధ్రువుడు అనే రాజు తన పేరిట ఇక్కడ గ్రామాన్ని నిర్మించారు. ఆయన పేరున ఈ గ్రామం దురాజ్పల్లిగా పేరు వచ్చినట్లు చెప్తుంటారు. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి పై దురాజ్పల్లి ఉంది. సుదీర్ఘ చరిత్ర కలిగిన పెద్దగట్టు జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి అత్యంత వైభవంగా ఘనంగా జరుపుకుంటారు. కోరిన కోరికలు తీరుతుండడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం కూడా తగిన ఏర్పాట్లు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూస్తుంది.

# పర్సన్ ఇంచార్జిలా... ప్రత్యేక అధికారులా ..?

(మొదటి పేజీ తరువాయి..)

ప్రత్యేక అధికారులను నియమిస్తారా తేలాల్సి ఉంది. ఇప్పటికే గ్రామపంచాయతీతో పాటు మండల, జిల్లా పరిషత్తో పాటు మున్సిపల్ల పాలకవర్గాల పదవీ కాలం ముగియడంతో పరిపాలన వ్యవస్థ అంతా ప్రత్యేక అధికారుల చేతిలోకి వెళ్ళింది. ఫిబ్రవరి 15,2020న ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 107 పీఏసీఎస్లకు ఎన్నికలు జరిగాయి. అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 21, సూర్యాపేట జిల్లాలో 44, నల్గొండ జిల్లాలో 42 సహకార పరపతి కేంద్రాలకు ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికైన సహకార సంఘాల చైర్మన్లతో కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) జిల్లా సహకార మార్కెటింగ్ సహకార సంస్థ (డీసీఎంఎస్) చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకున్నారు. వీరి పదవీ కాలం మరో 13 రోజుల్లో ముగుస్తుండడంతో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తుందా ..? పర్సన్ ఇంచార్జ్లను నియమిస్తుందా ...?, ప్రస్తుతం ఉన్న పదవీ కాలాన్ని పొడిగిస్తుందా తెలియని వాతావరణం నెలకొనడంతో ప్రస్తుతం ఉన్న సహకార సంఘాల చైర్మన్లు, ఇటు ఖాళీ అవుతున్న సహకార సంఘాల చైర్మన్ల స్థానంలో పోటీ చేయాలని ఉగిళ్ళు ఊరుతున్న ఆశావాహుల్లో టెన్షన్ నెలకొన్నది. కాగా ... ఇప్పటి వరకు స్థానిక సంస్థల అన్నింటిలో ప్రజాప్రతినిధుల పాలన గడువు ముగియడంతో ఇటువంటి పొడిగింపులు లేకుండా ప్రత్యేక అధికారులను నియమించి ప్రజాప్రతినిధుల పాలనకు ఫుల్స్టాప్ పెట్టింది. సహకార సంఘాల్లో సైతం పర్సన్ ఇంచార్జ్ను నియమిస్తుందా ..? ప్రత్యేక అధికారులను కొనసాగిస్తుందా ..? అంతు చిక్కని సమస్యగా మారుతుండడంతో పాలకవర్గాల్లో ఒకింత ఆందోళనకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా ... అసెంబ్లీ ఎన్నికలకు ముందు జిల్లా పరిధిలోని పీఏసీఎస్ల చైర్మన్లన్ని బీఆర్ఎస్ చేతిలో అత్యధికంగా ఉండగా, ఎన్నికల పరిణామాల తరువాత బీఆర్ఎస్ పార్టీ నుంచి అనేకమంది చైర్పన్లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డీసీసీబీ చైర్మన్లన్ని కాంగ్రెస్కే మెజార్టీ ఉండడంతో తమ పదవి కాలాన్ని మరికొంత కాలం పొడిగించాలని జిల్లా మంత్రుల ఆశీస్సులతో రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేసే పనిలో జిల్లా చైర్మన్లు నిమగ్నమైనట్లు సమాచారం. మరో 13 రోజుల్లో పదవి కాలం ముగుస్తుండడంతో ఇటీవల ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణతో వచ్చిన లక్షలాది రూపాయల కమీషన్లతో పెట్రోల్బంకులు, గోదాములు, నిర్వహణ పేరుతో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి బిల్లులు డ్రా చేసుకోవాలనే పనిలో కొంతమంది చైర్మన్లు పూర్తి సమయం కేటాయిస్తున్నట్లు తెలుస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 21 సహకార సంఘాలు ఉండగా, వాటికి ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎటువంటి మార్గ దర్శకాలు రాలేదంటూ సంబంధిత అధికారులు స్పష్టం చేస్తుండడంతో సహకార సంఘాల ఎన్నికలు ఇప్పట్లో నిర్వహించే వాతావరణం కనిపించడం లేదు. కాగా ... ఉమ్మడి జిల్లాలో 1740 గ్రామపంచాయతీల్లో, 73 మండల జడ్పీటీసీ స్థానాలు, 18 మున్సిపాలిటీలతో పాటు పదవి కాలాలు ముగియడంతో ప్రత్యేకాధికారి పాలన కొనసాగిస్తుండడంతో సహకార సంఘాలను సైతం పర్సన్ ఇంచార్జ్ల వైపే ప్రభుత్వం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తున్నప్పటికి డీసీసీబీ చైర్మన్లు మాత్రం మరో మారు తమ పదవి కాలాన్ని పొడిగించాలంటూ గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### బిజెపి నేత మనోహర్‌రెడ్డి

చౌటుప్పల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. లింగోజిగూడెంలోని చీకోటి విజయలక్ష్మీ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన బూత్ కమిటీల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలోని మోడీ సర్కార్ చేపట్టిన సంక్షేమ పథకాలపై బూత్ స్థాయిలో విస్తృత ప్రచారం చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన బిజెపి మండల, పట్టణ కమిటీల ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దూడల భిక్షం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, రామయనగోని శంకరయ్య, బందారపు లింగస్వామి, పాలకుర్ల జంగయ్య, గద్దం నర్సింహా, మునగాల తిరుపతిరెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, ముత్యాల భూపాల్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, రిక్కల సుధాకర్‌రెడ్డి, చినుకని మల్లేశం, గోశిక నీరజ, తడక సురేఖ, జి.జయశ్రీ, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, మండల అధ్యక్షులు అశోక్, వనం ధనుంజయ్య, కట్టా కృష్ణ, దిండు భాస్కర్, పబ్బు వంశీ, కడవేరు పాండు, కడారి లైయ్య, గట్టు మొగులయ్య, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, గీతం, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, రాదారపు సత్తయ్య, లగ్గోని పాండు, అమృతం దశరథ తదితరులున్నారు.

# శివ శివ శంభో అంటూ మార్మోగిన జిల్లా కేంద్ర పురవీధులు

(మొదటి పేజీ తరువాయి..)

అమ్మవార్లను నల్లగొండ జిల్లా కేంద్ర పురవీధులలో మహిళల కోలాటాల నడుమ భవ్యంగా ఊరేగింపు నిర్వహించారు. ఉత్సవంలో ఎక్కడా ఎవరికి ఇబ్బందులు కలుగకుండా నల్లగొండ ఎస్పీ రావుల నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ భక్త సులభుడు, భవభయ హరుడు భోళా శంకరుడు చెర్వుగట్టు రామలింగేశ్వరుని బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఉత్సవాలను తిలకించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్.నవీన్, ఆలయ సిబ్బంది ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు, నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య , మాజీ జడ్పిటీసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, జిల్లా నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, నేతగాని కృష్ణ, గడుసు శశిధర్ రెడ్డి, సట్టు సత్తయ్య, నార్కట్పల్లి , యల్లారెడ్డిగూడెం, చెర్వుగట్టు గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను కొలుచుకున్నారు.

# ఆడుకుంటూ వెళ్లి నీటి తొట్టిలో పడి మృతి చెందిన చిన్నారి

ప్రభాతవార్త (ఫిబ్రవరి 2): పాలకవీడు



హనుమయ్య గూడెం లో విషాదం.. తల్లి ఇంట్లో పని చేస్తుండగా కూతురు ఆడుకుంటూ వెళ్లి నీటి టాబ్బులో పడి చిన్నారి మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని హనుమయ్యగూడెం (బాభోజీ తండా)లో ఆదివారం మధ్యాహ్నం సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం హనుమయ్య గూడెం చెందిన బానోతు కృష్ణ కు గత 5 సంవత్సరాలు క్రితం టిఎస్ఎస్పి కానిస్టేబుల్ గా హైదరాబాదులో ఉద్యోగం రావడంతో అక్కడే తన భార్య శిరీష కూతురు నవనీతతో 18 నెలల ఉంటూ ఉద్యోగం చేస్తున్నాడు. ఉద్యోగ పరంగా ఆయనకు రెండు నెలల ట్రైనింగ్ ఉండడంతో తన భార్య శిరీషను కూతురు నవనీతను తన సొంత గ్రామమైన హనుమయ్య గూడెం పంపించాడు. ఆదివారం మధ్యాహ్నం సమయంలో శిరీష ఇంట్లో పని చేసుకుంటూ ఉండని నవనీత ఆడుకుంటూ బయటికి వెళ్లి నీటి టాబ్బులో పడిందని తెలిపారు. తల్లి శిరీష ఇంట్లో పని ముగించుకొని బయటికి వచ్చి చూసేసరికి నవనీత నీటితో కూడిన టాబ్బులో పడి మృతి చెందిందని తెలిపారు. ఈ విషయమై పాలకవీడు పోలీసులను అడగగా తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### శాసనమండలి చైర్మన్ గుత్తా

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

పట్టణం కేంద్రంలోని స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కెఎంఆర్ సురక్ష ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యజమాన్యం కాయితీ వెంకట్ రెడ్డి. మాట్లాడుతూ చిన్న పిల్లలకు భువనగిరిలో ఎన్నడూ లేని విధంగా అన్ని సేవలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డా ఆర్పిత రెడ్డి. డా పి. మేఘ .కాయితీ మణికంఠ్ రెడ్డి అవైస్ చీఫ్. గోంగూడి మహేందర్ రెడ్డి. ఎనబోయినా ఆంజనేయులు. చింతల క్రిష్టయ్య.పోతంశెట్టి వెంకటేశ్వర్లు. కూర వెంకటేష్. కైరంకొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు కార్మికులు హక్కుల సాధనలో భాగస్వామ్యం కావాలి

## జూలకంటి రంగారెడ్డి ,తుమ్మలపల్లి వీరారెడ్డి సిఐటియు లో చేరిన నాట్కో, మున్సిపాలిటీ కార్మికులు



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త, ఫిబ్రవరి 2:** సి ఐ టి యు కార్మికులు తమ హక్కుల సాధనలో, హక్కుల కోసం పోరాటంలో అందరూ భాగస్వామ్యం కావాలని సిపిఎం పార్టీ మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి వీరారెడ్డిలు పిలుపు నిచ్చారు. ఆదివారం నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్, హిల్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక నాట్కో ఫార్మా కంపెనీకి చెందిన కార్మికులు, నందికొండ మున్సిపాలిటీ చెందిన కార్మికులు భారీ సంఖ్యలో సిఐటియు యూనియన్ లో సిఐటియు జిల్లా నాయకులు ఎస్. కె. బషీర్ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా నాట్కో ,నందికొండ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు తమ సమస్యలను వారికి తెలియ జేశారు. అనంతరం సిపిఎం పార్టీ మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ నాట్కో ,మున్సిపాలిటీ కార్మికుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ప్రపంచం మొత్తం ఎర్రజెండా వైపు చూస్తుందని దేశంలో, రాష్ట్రంలో కార్మిక రాజ్యం రావాలని వాక్యా నించారు. కార్మిక రంగాన్ని సంఘటిత పరిచి యూనియన్లను ఏర్పాటు చేసి ఎంతవరకు సాధ్యమైతే అంతవరకు పోరాటం చేసేది సిఐటియు యూనియన్ అని, గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం చేసే సత్తా ఒక్క సిఐటియూ యూనియన్ కే ఉందని ఆయన అన్నారు. అనంతరం సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి వీరారెడ్డి మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం సిఐటియు పోరాటం చేస్తుందని, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికుల పొట్టలు కొట్టి యాజమాన్యులకు లబ్ధి చేకూరేలా పారిశ్రామిక విధానాన్ని అమల్లోకి తెస్తుందన్నారు. కార్మికులు పోరాటం చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని తుంగలో తొక్కి 12 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి కేంద్రం సన్నిద్ధం అవుతుందన్నారు. సమాన పని సమాన వేతనం లాంటి సుప్రీంకోర్టు ఉత్తర్వులను సైతం నిర్లక్ష్యం చేసి తక్కువ వేతనాలతో ఎక్కువ పనిని కేంద్రం ప్రోత్సహిస్తుందన్నారు. 78 ప్రభుత్వ శాఖలను ప్రైవేటీ కరణ చేసే విధంగా కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. ఎల్ఐసి ని విదేశీ సంస్థలకు అప్పజెప్పే విధంగా పన్నుతుందన్నారు. ఉత్పత్తి చేసే కార్మిక రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. పోరాడితే వచ్చేది హక్కు అని పోరాటం ద్వారానే సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు. మున్సిపాలిటీలు కొత్తగా ఏర్పాటు చేసినప్పుడే వాటి వనరులు కూడా సమకూర్చుకొని ఉంటే నందికొండ మున్సిపాలిటీలో నిధుల సమస్య ఉండేది కాదన్నారు .నందికొండ మున్సిపాలిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్మికుల ఐక్యతే సిఐటియు లక్ష్యం అన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్ రెడ్డి నాగిరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీ నారాయణ, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కె బషీర్, ఉపాధ్యక్షులు అవుతా సైదులు, చిరు నాగార్జున ,మల్లయ్య ,ప్రజానాట్యమండలి సభ్యులు చంద్రయ్య, నాగార్జునసాగర్ సిఐటియు నాయకులు బత్తుల గోవింద్, ఆనంద్ పాల్ ,రోశయ్య మరియు స్థానిక నాట్కో నందికొండ మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# హైవే పై రోడ్డు ప్రమాదం

### ముగ్గురు ఆర్టీసీ ఉద్యోగులకు తీవ్రగాయాలు




**కట్టంగూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు ఆర్టీసీ ఉద్యోగులు తీవ్రంగా గాయపడిన సంఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి కట్టంగూర్ సబ్ ఇన్స్పెక్టర్ మునుగోడు రవీందర్ వెల్లడించిన వివరాల ప్రకారం ఆర్టీసీ కి సంబంధించిన ఉద్యోగులు బొలెరో వాహనంలో విధి నిర్వహణ భాగంగా సూర్యాపేట నుంచి నల్లగొండకు వెళ్తుండగా ఐటిపాముల గ్రామ సమీపంలోని సత్తిరెడ్డి ఫ్యాక్టరీ దగ్గరికి వచ్చేసరికి ముందుగా అతివేగంగా వెళ్తున్న ట్రైలర్ లారీ డ్రైవర్ అకస్మాత్తుగా సడన్ బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వస్తున్న బొలెరో వాహనం డ్రైవర్ అయిన ఆర్టీసీ ఉద్యోగి బీరం ఉపేందర్ రెడ్డి సడన్ బ్రేక్ వేసినప్పటికీ కంట్రోల్ కాలేదు. దీంతో లారీ వెనుక నుంచి బొలెరో ఢీ కొట్టింది. వెను వెంటనే అదే వైపు నుంచి వస్తున్న గూడ్స్ బొలెరో వాహనం ఆర్టిసి బొలెరో వాహనాన్ని వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో ఆర్టీసీ బొలెరో వాహనం నుజ్జయింది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ ఉద్యోగులైన డ్రైవర్ బీరం ఉపేందర్ రెడ్డి తో పాటు గరినేపల్లి నరసింహా రావు, వద్దిరపోయిన వెంకటేశ్వర్లు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్సై రవీందర్ వెల్లడించారు.

# మాజీ ఎంపీపీ ఎడవల్లి రంగ సాయి రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి



**నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి2** నిడమనూరు మండలం తుమ్మడం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవల్లి రంగ సాయి రెడ్డి అకాల మరణంతో ఆదివారం ఆయన ఆత్మీయ సంస్మరణ సభకు మాజీ సీఎల్పీ నేత, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ రంగసాయి రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. నాగార్జునసాగర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను మర్చిపోలే మని కొనియాడారు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మాట్లాడుతూ రంగ సాయి రెడ్డి పార్టీలకు అతీతంగా పనిచేసేవాడని అందరివాడని అన్నారు. నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ ఆయన జ్ఞాపకాలు ప్రతిరోజు గుర్తుకొస్తున్నాయని అన్నారు. మాజీ జెడ్పిటిసి రామేశ్వరి మట్టా రెడ్డి. మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు చరిత్రలో నిలిచి పోతాయని అన్నారు. నాయకులు రంగ సాయి రెడ్డి చేసిన మంచి పనులను గురించి ఆత్మీయ సంస్మరణ సభలో కొనియాడారు. ఈ కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సహకార సంఘం చైర్మన్ పసుపులేటి సైదయ్య నాయుడు, సీనియర్ నాయకులు లింగారెడ్డి, సెక్టోరియల్ వ్యవసాయ శాఖ నాయకులు మే రెడ్డి వెంకట్ రాహుల్ రెడ్డి, నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, ఎడవల్లి వల్లభ్ రెడ్డి, ఎడవల్లి విక్రమ్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నూకల వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చంద్రారెడ్డి మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నారాయణ, మాజీ వైస్ ఎంపీపీ ఉన్నం చిన్న వీరయ్య, మేరెడ్డి వెంకట రమణ, కొండ శ్రీనివాస్ రెడ్డి నర్సింగ్ విజయకుమార్ గౌడ్, ముంగి శివ మారయ్య, మైసయ్య, చరక శ్రీను, పగిళ్ల శివ, విశ్వనాధుల రమేష్, లక్ష్మీనారాయణ, సతీష్ వెంకట్ రెడ్డి, గోవిందరెడ్డి వివిధ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కర్షకులకు నిల్ కార్పొరేట్లకు ఫుల్: సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 2:*




కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక కర్షకులకు నిల్ గా కార్పొరేట్ సంస్థలకు ఫుల్ గా కేటాయించి పేద బడుగు బలహీన వర్గాలకు పొట్టలు కొట్టి బడా బాబులకు కొమ్ముకాస్తు ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టారని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. ఆదివారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంపై సుమారు 50 శాతం మంది ఆధారపడి జీవిస్తుంటే కేవలం రెండు శాతం నిధులు మాత్రమే కేటాయించారని కార్పొరేట్ సంస్థలకు మాత్రం 13 లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కల్పించాలని ఆవేదన వ్యక్తపరిచారు. విద్య, వైద్యానికి కూడా నామమాత్రంగా కేటాయించారని, ధరల పెరుగుదలపై నియంత్రణ, నిరుద్యోగం తదితరుల అంశాలపై కేటాయింపులే లేవని తద్వారా పేదలపై అధిక బారాల పడేవిధంగా ఉన్నాయన్నారు. తెలంగాణలో 8 మంది పార్లమెంట్ సభ్యులు, ఇద్దరు మంత్రులు ఉన్న నయా పైసా తెలంగాణకు ఎందుకు కేటాయింపులు జరిపించలేకపోయారని వారిని ప్రశ్నించారు. ఈ బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్, బీహార్, ఢిల్లీ, గుజరాత్లకు మాత్రమే కేటాయింపులు జరిగాయని మిగిలిన రాష్ట్రాలకి మొండి చేయనని ఆవేదన వ్యక్తపరిచారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్పోరేట్ సంస్థలకు అనుకూలమైన ఈ బడ్జెట్ పై సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కూన్ రెడ్డి నాగిరెడ్డి, మండల కార్యదర్శి అవుతా సైదులు, మండల కమిటీ సభ్యులు పాదిలి వెంకన్న, రేబిల్లి వెంకటేశ్వర్లు, కారంపాడి ధనమ్మ, కోరే రమేష్ తదితరులున్నారు.

# బ్యాడ్మింటన్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం



**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 2:** గ్రేటర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో హాలియా మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షుడు గట్టు వెంకటేశ్వర్లు, కార్యదర్శి కేస శేఖర్ లు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రధమ విజేతలు చిందే వెంకట్, నలగొండ సతీష్ కుమార్, ద్వితీయ విజేతలు సుగురు నారాయణ, కొండలరావులకు బహుమతులను బహు మతులను, మెమొంటోలను అందజేశారు. కార్యక్రమంలో కోశాధికారి దొడ్డి జగదీష్, జోన్ చైర్మన్ గండె మహేష్, వైస్ చైర్మన్ అంకిశెట్టి రమేష్, వివేకా నంద యూత్ సభ్యులు తూటిపల్లి సైదులు, అంకిశెట్టి ప్రవీణ్ ,కృష్ణ, గౌతమ్, బిట్టు ,సమీర్ ,జీవన్ , ప్రసాద్ ,వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి చదవడం రాయడం నేర్పించాలి

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 2:*

పాలిటెక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి సెంటర్లలో ప్రతి విద్యార్థికి చదవడం రాయడం నేర్పించాలని ఫౌండేషన్ డైరెక్టర్ పాల్ రెడ్డి నరసింహ రెడ్డి తెలిపారు. ఆదివారం హాలియాలోనే విశ్రాంత ఉద్యోగుల భవనంలో వివిధ మండలాల అభ్యాసకులు కోఆర్డినేటర్ల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సెంటర్ లో ప్రతి స్టూడెంట్ కు ఖచ్చితంగా చదవటం, రాయటం వచ్చేవిధంగా మీకు నచ్చిన పద్ధతులో నేర్పాలని సూచించారు. అదేవిధంగా రిజిస్టర్ లో స్టూడెంట్స్ నేమ్స్ పక్కన వారి క్లాస్ ఉండేవిధంగా చూడాలని , ప్రతి స్టూడెంట్ మన ట్యూషన్ పాయింట్ చదవటం, రాయటం రావటానికి 2 రోజులకు ఒక సబ్జెక్టు చొప్పున వారానికి 3 సబ్జెక్ట్స్ చదివించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ మండలాల కోఆర్డినేటర్స్ రమేష్ రెడ్డి, అంజి, రిజ్వాన్ బాబా, నర్సింహ, శేఖర్ వివిధ మండలాల అభ్యాసికులు పాల్గొన్నారు.



# మైనార్టీలకు అండగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

### ఇచ్చిన మాట నెరవేర్చిన ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపిన గ్రామ నాయకులు

**అనంతగిరి ఫిబ్రవరి 02 ప్రభాత వార్త:** మైనార్టీలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం హామీనీ నెరవేర్చారని మైనారిటీ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ సిరాజ్,ఖాసిం రాజి తెలిపారు. మండల పరిధిలోని పాలవరం ఆవాస గ్రామమైన రంగయ్యగూడెం లో ఖబరస్తాన్ కు సిసి రోడ్డు నిర్మాణం పూర్తయిన సందర్భంగా మైనార్టీ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లగా మైనార్టీల కబరస్థాన్ కు వెళ్లే దారి గుంతలమయంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,స్థానిక గ్రామ శాఖ అధ్యక్షుడు మట్టపల్లి రామకోటయ్య ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా చొరవ చూపి సిసి రోడ్డు నిర్మాణం కొరకు నిధులను మంజూరు చేయించి రోడ్డు పూర్తి చేశారని అన్నారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.ఖబరస్తాన్ రోడ్డు నిర్మాణం చేపట్టిన ఎమ్మెల్యేకు గ్రామ ముస్లింలు రుణపడి ఉంటారని గత ప్రభ్నుత్వంలో గ్రామం



అభివృద్ధికి నోచుకోలేదని ఇచ్చిన మాట ప్రకారం అనతికాలలోనే రోడ్డు నిర్మ్నాణ కొరకు నిధులు మంజూరు చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు.తాము ఎల్లప్పుడూ మైనారిటీలకు అండగా ఉంటామని చెప్పిన మంత్రి,ఎమ్మెల్యే లు భరోసా ఇవ్వడం ఆమేరకు మైనార్టీల అభివృద్ధికి కృషి చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ సిరాజ్,సయ్యద్ నజీర్ సయ్యద్ షరీఫ్,సయ్యద్ యాకుబ్,సయ్యద్ హుస్సేన్,మహమ్మద్,రఫీ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

*నడిగూడెం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:*



సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం పెండింగ్ క్లైముల పరిష్కారం కోరుతూ చెప్పులు అరిగేలా కార్మికులు సంక్షేమ కార్యాలయాల చుట్టూ భవన నిర్మాణ కార్మికులు తిరుగుతున్న ప్రభుత్వం అధికారులు స్పందించడం లేదని భవన నిర్మాణ కార్మిక సంగం మండల ప్రధాన కార్యదర్శిచిక్కుళ్ళ ఉపేందర్ అన్నారు నడిగూడెం మండల కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం ఆదివారం జరిగింది .సూర్యాపేట జిల్లాలో రెండు కార్యాలయాలు ఉంటే ఒక్క కార్యాలయంలో రెగ్యులర్ అధికారులు లేక ఇన్చార్జిలను నియమించడంతో ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు రారో తెలియని అయోమయ పరిస్థితిలో కార్మికులు ఉన్నారన్నారు. పెండింగ్ క్లైముల కొరకు కొత్త కార్డు కోసందరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇవ్వడం లేదన్నారు.రెన్యూవల్ కార్డు ల కోసం రోజుల తరబడి తిరుగుతున్న ఉన్నత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి ఏ సి ఎల్ ఏ ఎల్ ఓ జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు.మండల కోశాధికారి గోలి వీరబాబు నోసిన అంజి నార్ల శీను రాయపూడి శ్రీను నూసిన వెంకన్న లాలు రమేషు లింగయ్య సోమయ్య శ్రీను రాములు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

*కోదాడ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:*

వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ఫిబ్రవరి 7న హైదరా బాద్ లో జరిగే లక్షల డప్పులు, వేలగొంతుల మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో వర్గీకరణ సాధించుకొనుటకై మందకృష్ణ మాదిగ తలపెట్టిన మహాసభకు తమ మద్దతు తెలిపామని ప్రతి ఒక్క మాదిగ బిడ్డ సంకన డప్పు వేసుకొని హైదరాబాదులో జరగబోయే సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం మేరకు తక్షణమే ప్రభుత్వాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు



వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఇన్చార్జి బాణాల అబ్రహం, పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ, జిల్లా నాయకులు పిడమర్తి బాబురావు, కందుకూరి నాగేశ్వరరావు, బల్లె పంగు స్వామి, కుడుముల చిన్న వెంకయ్య, సంజీవ్ రావు, కొత్తపల్లి శ్రీను, లింగారావు, కుడుముల కళ్యాణ్, పంది వెంకటేశ్వర్లు, శ్రీను, శ్రావణ్,సోమపంగు శ్రీను, కర్ల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక బడ్జెట్

**నడిగూడెం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త,:**



కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ల అనుకూల రైతు వ్యతిరేక బడ్జెట్ అని 202526 బడ్జెట్లో వ్యవసాయ రంగం లో ఎరువులు సబ్సిడీ 4 వేల కోట్ల రూపాయలు, ఫసల్ భీమా కు3 వేల కోట్ల రూపాయల కోత పడింది ఫసల్ బీమా సబ్సిడీఎరువుల రేట్లు తగ్గింది విభజన హామీ ప్రకారం తెలంగాణ కు ప్రత్యేక నిధులు కేటా యించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లకొండ సత్య నారాయణ అన్నారు. ఆదివారం నడిగూడెంలో విలేకరులతో బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయి అంటూ ప్రసంగం చేశారు కానీ దేశం లో మూడు, నాలుగు రాష్ట్రాల కు నిధులు కేటాయింపులు చేసి ఎక్కువ రాష్ట్రాలకు మొండి చేయి చూపిస్తూ అన్యాయం చేశారు అని అన్నారు, విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రం కు ప్రత్యేక నిధులు కేటాయించాలని, వ్యవసాయ రంగం కు, ఉపాధి హామీ పథకం కు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మార్పీఎస్ కార్యవర్గం ఎన్నిక

*నడిగూడెం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:*

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నడిగూడెం మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో నడిగూడెం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు మిట్ట గనుపుల మోసే ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకోవడం జరిగింది .గ్రామ శాఖ అధ్యక్షులుగా చేకూరు కృష్ణ ఉపాధ్యక్షులుగా నెమ్మది స్వామి పులి రాజు ప్రధాన కార్యదర్శి నెమ్మది కాంతారావు కార్యదర్శి నెమ్మది బాబు కోశాధికారులుగా చేకూరి ఆనంద్ రావు చేకూరి సుమన్ సహాయ కార్యదర్శులుగా నెమ్మది సురేష్ ఇవాళ పొంగు ఉపేందర్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మొలుగురి సైదులు మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.






## బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం

*నడిగూడెం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:*



కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని బడ్జెట్ కేటాయింపులు తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపిందని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్ అన్నారు. పలు ప్రాజెక్టు లు పథకాలకు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రధాన ప్రాజెక్టులకు నిధులు ఇవ్వలేదన్నారు. గత మూడు సంవత్సరాలుగా కేంద్రం నుండి గ్రాంట్ల పద్దు కింద పూర్తిస్థాయిలో నిధులు రావడం లేదన్నారు. తెలంగాణకు తీరని అన్యాయం చేశారన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మునగాల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ,సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని జీవో నెంబర్ 51 సవరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం ఎల్ నాగార్జున అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామపంచాయతీ సిబ్బంది లందరినీ పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని జీవో నెంబర్ 51 ని సవరించి. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని పంచాయితీ సిబ్బంది కి ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు చెల్లించాలని ఇన్సూరెన్స్, ఈఎస్ఐ,పిఎఫ్, సౌకర్యం కల్పించాలని కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినారు.ఈ కార్యక్రమంలో ఎల్ నాగార్జున, ఎం ఎంకన్న,ఎం ముత్తయ్య,పరుశురాములు, రాజు, సీతారాములు, సైదులు, నాగరాజు, వీరయ్య, రఘు,టీ ముత్తయ్య, సాగర్, పాల్గొన్నారు

## రిటైర్ ప్రధాన ఉపాధ్యాయుడు మృతి పట్ల సంతాపం



మునగాల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మునగాల గ్రామానికి చెందిన వక్కవంతుల .రామారావు మృతి పట్ల పలువురు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు .ఆదివారం భౌతిక కాయం పై కోదాడ లో ని రామారావు పెద్ద కుమారుడైన వక్కవంతుల నాగార్జున ఇంటిలో పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు మేదరమెట్ల. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వక్కవంతుల .రామారావు ఉత్తమ ఉపాధ్యాయునిగా అనేకమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది వారిని ప్రయోజకులకు చేసినటువంటి వ్యక్తి రామారావు అని వీరి కుటుంబం మొదటి నుండి వామపక్ష భావజాలానికి చెందినా వారిగా ఉండేవారన్నారు. వీరు ఉపాధ్యాయ వృత్తిని చేసుకుంటూ కళల పట్ల అమితమైన ఉత్సాహంతో సామాజిక నాటకాలు అనేకం ప్రదర్శించారన్నారు. కుటుంబసభ్యులకు సంతాపం సానుభూతిని తెలియజేసినారు. ఈ సంతాపం తెలిపిన వారిలో దేవర వెంకటరెడ్డి మునగాల సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ కొక్కిరేణి మాజీ సర్పంచ్ వక్కవంతుల ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలి.

*.. ప్రభుత్య విప్..ఆలేరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

యువత ఉపాధి అవకాశాలను పెంపొందించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్య విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం పట్టణం లో నమోజు రాజు ఏర్పాటు చేసిన నూతన శ్రీ రేణుక ఎల్లమ్మ ఫ్యామిలీ రెస్టారెంట్ దాబా ప్రారంభోత్సవం చేసి, ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమం లో మాజి కాన్సిలర్ చింతల పణి సునీత




శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆడేం సంజీవ రెడ్డి, మాజి సర్పంచ్ కుళ్ళ నర్సింహులు,ద్యారాపు శంకర్, కృష్ణ,సుంకరి విక్రమ్, పర్రె రమేష్, ఎండి సలీం, గౌస్, కాసుల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.




## ముస్తాబైన శ్రీ రామకృష్ణ సాయి మందిరం

*రాజాపేట, 02 రాజాపేట.*

నేడు శ్రీరామకృష్ణ సాయి మందిరంలో వసంత పంచమి వేడుకలు, ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాలు ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు రాజాపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవా రాజపేటలోని మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో 20 సంవత్సరాల ఆలయ వార్షికోత్సవం వసంత పంచమి వేడుకలు సోమవారం నిర్వహించేందుకు ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలమాలలు, వచ్చని తోరణాలు, విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరించారు. శ్రీ సీతారాముల వారి కళ్యాణం నిర్వహించేందుకు ప్రత్యేక కళ్యాణమంటపాలు పూలతో ఏర్పాటు చేసారు. బ్రహ్మశ్రీ త్రిగుల్ల రామమూర్తి శర్మ, ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ లు పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉదయం గణపతి పూజ, స్వస్తివాచనం, కలశస్థాపన, ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పంచామృత అభిషేకములు, ఆవాహిత దేవత హవనములు కార్యక్రమాలను అనంతరం ఉదయం 11



గంటలకు శ్రీ సీత రామచంద్ర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూల పందిరిలో కనుల పండుగ నిర్వహించెందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శ్రీ స్వామి వారి కళ్యాణోత్సవం అనంతరం సరస్వతి పూజ, సామూహిక అక్షరాభ్యాసం, కార్యక్రమాలు జరపనున్నారు మధ్యాహ్నం భక్తజనులకు మహదాశీర్వచనము తీర్థప్రసాదవేతరణ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు, సాయంత్రం మాంటిస్సోరి స్కూలు కరస్పాండెంట్ దశరథ ఆధ్వర్యంలో విద్యార్థినిలు రామాయణ నృత్య సహిత కథగానాన్ని, సాయంత్రం పల్లకి సేవ అనంతరం హైదరాబాదుకు చెందిన పబ్బోజు శోభారాణి బృందం చే మంగళ నీరాజన సేవా భజన కార్యక్రమాల్ని చేపట్ట నున్నట్లు భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వివాహకులు కోరారు.

## విద్యుత్ శాఖ అధికారి పై చర్య తీసుకోవాలి

*ఆలేరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో విధులు నిర్యహిస్తున్న విద్యుత్ శాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా కార్యదర్శి జాలపు సురేందర్ రెడ్డి కోరారు.సోమవారం ఏర్పాటు చేసిన సమావేశం లో ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ. లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ అధికారి విధుల పట్ల నిర్లక్ష్యయ ధోరణి వహిస్తున్నాడని జాలకు సువర్ణ వ్యవసాయ భూమి వద్ద ట్రాన్స్ఫర్మర్ 16 కే వి విద్యుత్ అధికారులు జీవన రాశులకు చుట్టూ ఎలాంటి రక్షణ కవచం ఏర్పాటు చేయడంతో ఆదివాసీ కమ్మలమ్మ గొర్ల కాపరి దాహం కోసం వెళ్లిన ఒక్క మేక విద్యుత్ షా గురై వెంటనే మృతి చెందడంతో వారు కన్నీరు మున్నీరయ్యారు. గ్రామంలో రైతులందరూ విద్యుత్ శాఖ అధికారి పై చర్యలు తీసుకోవాలని బలంగా కోరుకుంటున్నారు.

## నాయబ్ తహసిల్దార్ గా పదోన్నతిపై యాదగిరి బదిలీ

*రాజాపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

రాజాపేట తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా చక్కగా విధులు నిర్వర్తించిన యాదగిరి నాయబ్ తాసిల్దారుగా ప్రమోషన్ పై సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం యాదగిరిని తహసిల్దార్ దామోదర్ ఇతర కార్యాలయ ఉద్యోగులు జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.

## కొత్త చెరువులో జేపసీ రైతుల నిరస

*రాజాపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

మండల రైతు జేపసీ ఆధ్వర్యంలో రాజాపేట గ్రామంలోని కొత్త చెరువులో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ 0,బీర్ల ఐలయ్య నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జెసి కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ బెడిద వీరేశం, బిజెపి నాయకులు చిగుళ్ల బీరయ్య, చిలిమల్లపల్లి లక్ష్మణ్, సాధన బోయిన శంకర్, అంకతి సుదర్శన్, అకతి నరసయ్య, వెంకటేష్, వడ్డరి



కిష్టయ్య, బుడిగజగాల జిల్లా అధ్యక్షుడు రాజు, అంకతి రాజేశ్వర్, కాకల చిన్న ఉపేందర్, రామిడి సత్తిరెడ్డి, నాగపురి పుల్లయ్య, సురేష్, రేణిగుంట మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రాంజీ నాయక్ బియ్యం అందజేత

*రాజాపేట, ఫిబ్రవరి*



డావత్ ఈశ అనారోగ్యంతో మరణించగా ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించిన రాంజీనాయక్ చౌహాన్ 50 కిలోల బియ్యం అందచేశారు. ఈకార్యక్రమంలో ఎ. ఎం.సి. డైరెక్టర్ మాలోత్ విఠల్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు మాన్య నాయక్ చందు నాయక్, సీతారాం నాయక్, హీరాలాల్ నాయక్, గ్రామ శాఖ అద్యక్షులు నరసింహ నాయక్, శ్రీను నాయక్, శ్రీకాంత్ నాయక్, బిచ్చు నాయక్, నగేష్ నాయక్, రాజేష్ నాయక్, రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట వడ్డెర సంఘం మండల అధ్యక్షునిగా గొలుసుల యాకూబ్

*రాజాపేట, ఫిబ్రవరి*

తెలంగాణ వడ్డెర సంఘం రాజపేట మండల అధ్యక్షుడిగా సోమరం గ్రామానికి చెందిన గొలుసుల యాకూబ్ ని మండల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రాజపేట మండల ముఖ్య నాయకుల సమావేశం సోమరం గ్రామంలో గొలుసుల శంకరయ్య అధ్యక్షతన జరగగా ఏకగ్రీవంగా సమావేశంలో ఎన్నుకున్నారు. ఆయనకు వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందజేసారు .అనంతరం గొలుసుల యాకుబ్ మాట్లాడుతూ తనమీద నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు కులస్తులకు, రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఆయిలమల్లు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఉన్న ఏ ఒక్కరికి వడ్డరికి సమస్య వచ్చిన తక్షణమే పరిష్కారం కోసం పనిచేస్తానని ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా మండలంలో ఉన్న వడ్డెర్లకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గొలుసుల శంకరయ్య, దండ్ల ఉప్పలయ్య, గొలుసుల నరసింహ, గొలుసుల స్వామి, గొలుసుల కిష్టయ్య, గొలుసుల ఉపేందర్, పల్లపు సుశీల, గొలుసుల బాబు, దండుగుల యాదమ్మ,వడ్డెర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్య తీసుకోవాలంటూ ఫిర్యాదు

*రాజపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

ప్రభుత్వ బీర్ల ఐలయ్య పై టిఆర్ఎస్ పార్టీ వారు, చానల్స్ వారు సోషల్ మీడియా ద్వారా చేసిన నిరాధార ఆరోపణలపై తీవ్రంగా ఖండిస్తూ ప్రచారం చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆదివారం పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ మాట్లాడారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాడోత్ విటల్ నాయక్, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్, గౌర బక్కయ్య, రావుల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## వడ్డెరలను తక్షణమే ఎస్టీ లో చేర్చాలి

*ఆలేరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

వడ్డెరలను తక్షణమే ప్రభుత్వం ఎస్టీ లో చేర్చాలని వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇత్తరి గణేష్ అన్నారు. ఆదివారం తెలంగాణ వడ్డెర అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆలేరు మండల కేంద్రంలో వడ్డెర సంఘం భవనంలో మండల అధ్యక్షుడు మార్గ సత్తయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం రాజపేట మండల అధ్యక్షునిగా సోమారం గ్రామానికి చెందిన గొలుసుల యాకూబ్ కు నియామక పత్రాన్ని అందజేశారు..ఈ కార్యక్రమంలో ఆలేరు మండల యూత్ అధ్యక్షులు మార్ల సాయి కుమార్, వనం యాదగిరి వల్లెపు మల్లేష్, దండుగుల అశోక్, బోట్ల శ్రీనివాస్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## వడ్డెరలను తక్షణమే ఎస్టీ లో చేర్చాలి

*ఆలేరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*



వడ్డెరలను తక్షణమే ప్రభుత్వం ఎస్టీ లో చేర్చాలని వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇత్తరి గణేష్ అన్నారు. ఆదివారం తెలంగాణ వడ్డెర అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఆలేరు మండల కేంద్రంలో వడ్డెర సంఘం భవనంలో మండల అధ్యక్షుడు మార్గ సత్తయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం రాజపేట మండల అధ్యక్షునిగా సోమారం గ్రామానికి చెందిన గొలుసుల యాకూబ్ కు నియామక పత్రాన్ని అందజేశారు..ఈ కార్యక్రమంలో ఆలేరు మండల యూత్ అధ్యక్షులు మార్ల సాయి కుమార్, వనం యాదగిరి వల్లెపు మల్లేష్, దండుగుల అశోక్, బోట్ల శ్రీనివాస్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల వ్యతిరేక బడ్జెట్

...వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

**చండూరుగ్రట్టుప్పల,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:** కేంద్ర బడ్జెట్ పేదలను నిండా ముంచిన బడ్జెట్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య,రైతుసంఘం నాయకులు బండా శ్రీశైలం విమర్శించారు. ఆదివారం రోజున గట్టుప్పల్ మండల కేంద్రంలో కేంద్ర బడ్జెట్‌ను వ్యతి రేకిస్తూ బడ్జెట్ కాపీలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేటాయించిన 63 వేల కోట్లు మాత్రమే ఉందని, పట్టణ ఉపాధిహామీ పథకాన్ని ప్రారంభించాలని అనేక సార్లు సూచించామని,కానీ ఆ ప్రస్తావన తేలేదని ,ఈ బడ్జెట్ ద్వారా ఉపాధిహామీ రంగాన్ని ఎంత చిన్నచూపు చూస్తుందో అర్థమవ్ుతుందన్నారు. రైతు మద్దతు ధర మర్చి పోయారన్నారు. ప్రధాని ఇది పేదల బడ్జెట్ అని చెప్పడం మోసపూరితమైన కుట్రఅని అర్థమవుతుందన్నారు. హైద్రాబాద్ నుండి విజయవాడ వెళ్లే రైలు డబుల్ ట్రాక్ ఏర్పాటు చేయాలని తెలుగు ప్రజలు కొట్లాడుతున్నా ఆ ఊసే బడ్జెట్‌లో లేదన్నారు. ఇది పేదల బడ్జెట్



ఎలా అవుతుందని కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది పేదల బడ్జెట్ కాదని,కార్పోరేట్ సంస్థల బడ్జెట్ అని విమర్శించారు. బిజెపి రాజకీయ ప్రయోజనం కోసం పెట్టిన బడ్జెట్అని,ఈ బడ్జెట్‌ను వ్యతిరేకించాలని ప్రజలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కర్నాటి సుధాకర్,ప్రజా సంఘాల నాయకులు కర్నాటి వెంకటేశం,పసుపుల చెన్నయ్య,కర్నాటి యాదయ్య, ఏడుకొండలు, నవీన్, దుబ్బాక శంకర్, మంగ యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ శక్తులకు అనుకూల బడ్జెట్

...నాంపల్లి చంద్రమౌళి




**నాంపల్లి,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అను కూలంగా ఉందని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను ధ్వంసం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధిహామీ చట్టానికి బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించలేదని ఆవేధన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం,ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వలేదని,ప్రజా పంపిణి వ్యవస్థకు నిధులు కేటాయింపులో మొండి చేయి చూపారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి తగినన్ని నిధులు లేవని విమర్శించారు. నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ఆయన ఆరోపించారు. కార్పోరేట్ శక్తులకు రాయితీలు కల్పించడం,సామాన్యులకు ముంచడం మోదీ లక్ష్యమన్నారు. ఇప్పటికైనా ఈ బడ్జెట్‌ను మార్చి సవరణ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి కోరె లలిత,సిఐటియు మండల నాయకులు పల్లేటి హరికృష్ణ,ఎదుళ్ల సునీత,సంజీవ,లక్ష్మయ్య,భిక్షమయ్య,రాములు,తదితరులు పాల్గొన్నారు.




## వ్యవసాయశాఖలో మామూళ్ల జోరు

ఒక్కో ఫెర్టిలైజర్,ఎరువుల షాపునుండి

రూ.10వేలు వసూలు చేయండి...

**చండూరు,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖకు తెగులు అంటు కుంది. ఎప్పటి కప్పుడు నిఘా పెట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చూడాల్సిన అధికారులే మామూళ్ల మత్తులో వ్యాపారస్తుల నుండి ఏడాదికి 10వేల రూపాయలకు పైగా మామూలు తీసుకొని అధికారులకు ముట్టజెబుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల డివిజన్ పరిధిలోని 120కిపైగా ఎరువుల దుకాణాలనుండి ఒక్కో దుకాణం నుండి 10వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి ఒక అధికారి ఉంటూ చూసుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. "మా పెద్దసారు కారు కొనుగోలు చేయాలనుకుంటున్నాడు" కనుకనే మీరందరూ ఒక్కో దుకాణం నుండి 10వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. రైతు శ్రేయస్సు కోసం ప్రజా ప్రభుత్వం పని చేస్తుంటే,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అధికారులే ఇలాంటి మామూళ్లకు వసూళ్లకు పాల్పడటం చూసి రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబందిత అధికారులు స్పందించి మామూళ్ల వసూలు నిలిపివేసే విదంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పరామర్శించి.. ఆర్థిక సాయం అందజేసి



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన గోలి సత్తయ్య ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులు ఆదివారం నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతి ప్రకటించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, శంభులింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అరూరి నర్సింహా, ఆంజనేయస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గోలి గణేష్, మాజీ వార్డు సభ్యురాలు అంతటి శోభ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిరగోని శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ సలహాదారులు పబ్బుగిరి ప్రసాద్, నాయకులు ఏనుగు సుధాకర్ రెడ్డి, కాటం సత్తయ్య, దేశబోయిన మల్లేష్, అంశల శ్రవణ్, గోలి శంకరయ్య, గుండెపూరి చంద్రయ్య, వట్టిపల్లి మల్లేష్, చెరుకు నాగరాజు, గోలి మహేష్, అరూరి పాండు, గోలి నరేష్, గోలి రాజు, వడ్డేపల్లి శివకుమార్, ఎస్ కే జహంగీర్, అరూరి శివ, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు

## నెట్ బాల్ నేషనల్ గేమ్స్ (ఇండియన్ ఒలంపిక్స్) కి ఎంపికైన విద్యార్థులు

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 2*



నాగార్జునసాగర్ హిల్ కాలనీ సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడల్లో కూడా ప్రతిభ చూపిస్తూ తమ పాఠశాలకు గుర్తింపుని తెస్తున్నారు, సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు జే సుప్లవి రాజ్, ఎస్.కె రిజ్వాన లు గత రెండు వారాలుగా మహబూబ్ నగర్ ఇండోర్ స్టేడియం లో జరిగిన నెట్ బాల్ క్రీడాకారుల క్యాంపులో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఇండియన్ ఒలంపిక్స్ కి ఎంపికైనట్లుగా సెయింట్ జోసెఫ్ హైస్కూల్ హెచ్ఎం సిస్టర్ లలిత తెలిపారు, ఫిబ్రవరి ఆరో తారీకు నుంచి 15వ తారీఖు వరకు ఉత్తరాఖండ్ లో జరిగే నెట్ బాల్ 38వ నేషనల్ గేమ్స్ (ఇండియన్ ఒలంపిక్స్) లో పాల్గొంటారని తెలిపారు, నేషనల్ గేమ్స్ కి సెలెక్ట్ అయిన జె సుప్లవీ రాజ్ ,ఎస్కె రిజ్వాన లను సెయింట్ జోసెఫ్ పాఠశాల హెచ్ఎం సిస్టర్ లలిత, సిస్టర్ మతీన, సిస్టర్ క్లారా, పాఠశాల పిఈటి కిరణ్ కుమార్ మరియు సెయింట్ జోసెఫ్ హై స్కూల్ అధ్యాపక బృందం అభినందించారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన రామచంద్రనాయక్



**పెద్దవూర ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** పెద్దవూర మండల కేంద్రంలో ఆదివారం జరిగిన ఏఈఓ రమేష్ నాయక్ వివాహా వేడుకలలో పాల్గొని వధూవరులను ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ ఆశీర్వదించారు. నల్గొండ జిల్లా ఎంసీహెచ్ఓ డాక్టర్ మాత్రు నాయక్,ఎంసీపీఐ రాష్ట కార్యదర్శి వస్కుల మట్టయ్య,మాజీ సర్పంచ్ కేతావత్ భిక్ష నాయక్,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్, ఎక్సైజ్ సూపరిం టెండెంట్ తిరుపతి నాయక్,బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు రాజబాబు నాయక్ తదితరులు ఆశీర్వదించారు.

## బీసీ గర్జనకు తరలి వెళ్లిన నాయకులు

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 2:*



వరంగల్లో తలపెట్టిన బీసీ గర్జనకు ఎం సి ఎం ఫౌండేషన్ చైర్మన్ నల్గొండ ఆంజనేయులు ఆదేశానుసారం హాలియా మున్సిపాలిటీ నుంచి బీసీ నాయకులు ఆదివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా హాలియాలో ర్యాలీ నిర్వహించి వరంగల్ కు తరలి వెళ్లారు. వరంగల్ కు తరలి వెళ్ళిన వారిలో లోకసాని శీను, వనమాల కోటి, చిట్టిమల్ల శివ, మారుపాక మల్లికార్జున్, కంపసాటి సైదులు, నిడిగంటి అనిల్, గుండ్ల సాయికుమార్, కేసాని కిషోర్, బొమ్మ పాల కోటేష్, పొదిల పునీత్, ఎన్సీఎం ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## బీమాతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా - చిరుమర్తి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబాలకు అందించే బీమా సౌకర్యం వారి కుటుంబాలకు భరోసానిస్తుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఇటీవల ప్రమాదాల బారిన పడి మరణించిన చిట్యాల మండలం పేరేపల్లి గ్రామానికి చెందిన పోలోజు వెంకట చారి కుటుంబ సభ్యులకు రూ.2లక్షల భీమా చెక్కును ఆయన కార్యకర్తల కుటుంబీకులకు పంపిణి చేశారు. ఎవరైనా కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబాలకు బాసటగా నిలవాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రమాద భీమా సౌకర్యం కల్పించారని ఆయన పేర్కొన్నారు.



## బస్సు ఏర్పాటుకు సహకారం

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*



ఫిబ్రవరి 7వ తారీకున హైద్రాబాదులో తలపెట్టిన మాదిగల లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి మండల ఎంఆర్‌పిఎస్ నాయకుల కోరిక మేరకు తన వంతు సహకారంగా మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ సహాయంగా( 1బస్సు )ఏర్పాటు చేశారు. ఆయనకు మాదిగ కులస్థుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ మండల నాయకులు శాలువాలతో సన్మానం చేశారు.

## ఘనంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

<u>చిట్యాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త</u>

తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి 71 వ జన్మదిన వేడుకలను స్థానిక కనకదుర్గ దేవఆలయంలో గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అమ్మవారి ప్రాంగణంలో జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి, పులిహోర ప్రసాదాన్ని కార్యకర్తలకు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, కాంగ్రెస్ చిట్యాల పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్



కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పందిరి శ్రీనివాసులు, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు తెరుటుపల్లి హనుమంతు, పోలా పెద్దయ్య, బండారు విశ్వనాథం, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రేముడాల లింగస్వామి, పాటి మాధవరెడ్డి, ఎస్ కే ఇబ్రహీం, పందిరి రమేష్, బొబ్బల రామ్ రెడ్డి, బూరుగు కృష్ణయ్య, వేలుపల్లి సందీప్, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గోడపత్రిక ఆవిష్కరణ

<u>చిట్యాల, ఫిబ్రవరి 2, ప్రభతవార్త</u>

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో లక్ష డప్పు ల వేల గొంతుల కార్యక్ర మగోడ పత్రికను ఆదివారం ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు లక్ష డబ్బులు వేల గొంతులు మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. చిట్యాల మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్నటువంటి మాదిగలు, మాదిగ ఉప కులాల ప్రజలు ఫిబ్రవరి 7న ప్రతి గ్రామము నుంచి డప్పు సంకన వేసుకొని స్వచ్ఛందంగా ఉరుకో బస్సు, ఊరుకో డీసీఎం తీసుకొని హైదరాబాద్ కు తరలివెళ్లి ఎస్సి ఏబిసిడి వర్గీకరణ సాధించుకోవడం కోసం లక్ష డబ్బులు వేల గొంతుల మహా ప్రదర్శనలో పాల్గొనవలసిందిగ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణమాదిగ, పాలకృష్ణ మాదిగ, పోకల రమేష్



మాదిగ, బిక్షం మాదిగ, పెరిక నరసింహా మాదిగ, జోగు ప్రవీణ్ మాదిగ, రుద్రవరం దశరథ మాదిగ, పాల మహేష్ మాదిగ, పందుల అంజయ్య మాదిగ, ఏర్పుల వినోద్ కుమార్ మాదిగ, జిట్టా శ్రీకాంత్ మాదిగ, గంగాపురం గణేష్ మాదిగ, జిట్టా సాయి వర్ధన్ మాదిగ, జిట్టా స్వామి మాదిగ, చింత సురేష్ మాదిగ, కక్కిరేణి కృష్ణ మాదిగ, భాస్కర్, జిట్టదురేష్, జిట్టాసైదులు, జిట్టా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ అండ : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

### కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు అందజేత

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా.. లేకున్నా.. కార్యకర్తలకు అండగా ఉంటుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పోలోజు వెంకటాచారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్న ఆయన కుటుంబానికి ప్రమాద బీమా ద్వారా వచ్చిన రూ. 2లక్షల చెక్కును నార్కట్ పల్లిలోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఆయన బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొలను వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కొలను సతీష్ గౌడ్ లతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని గట్టిగా విశ్వసించిన కేసీఆర్ వారి సంక్షేమానికి పెద్దపీట వేశారని కొనియాడారు. పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబాలకు బాసటగా నిలవాలనే ఆలోచనతోనే ప్రమాద



బీమా సౌకర్యాన్ని కల్పించారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలెవరైనా ప్రమాదవశాత్తు మృతిచెందితే నామినికి రూ. 2 లక్షల బీమా చెక్కును పార్టీ అందజేస్తున్నదని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు అంతటి శివ కుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఆనగంటి కిరణ్, నాయకులు అంజయ్య, శేఖర్, మల్లేష్, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## “ చిగురించిన ” ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులైనా ప్రతిభలో తక్కువ కాదని నిరూపించారు పానగల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు.ఆదివారం యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ జూనియర్ కళాశాలలో నల్లగొండ జిల్లాలో నిర్వహించిన వివిధ ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ఫెయిర్‌లలో వివిధ ప్రభుత్వ పాఠశాలలు మరియు అభ్యాసక సెంటర్లకు చెందిన సుమారు 470 విద్యార్థులు పాల్గొన్నారు.పానగల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనతో న్యాయనిర్ణేతలు, ప్రేక్షకులను అబ్బురపరిచారు. గ్రూప్ డాన్స్ విభాగంలో మొదటి బహుమతి, స్కిప్పింగ్ విభాంగలో మూడవ బహుమతి, ఇతర అంశాలలో పాల్గొన్న విద్యార్థులకు నల్గొండ జిల్లా షీ టీం సీఐ ప్రభాకర్ చేతులమీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రీజియన్ కోఆర్డినేటర్ సునీల్ ,యూత్ ఫర్ సేవా సభ్యులు స్వామి, సైదులు, తిరుపతి జానయ్య, వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్స్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

## అనాధలకు, అభాగ్యులకు అన్నదానం చేయడం తృప్తికరంగా ఉంది

<u>నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త</u>



తమ జీవితాలలో ముఖ్యమైన రోజులలో తమ శక్తి మేరకు అనాథలకు అభాగ్యులకు బాటసారులకు అన్నదానం చేయడానికి సహకరిస్తున్న నార్కట్‌పల్లి మనం స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని అన్నారు నార్కట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయితీ మాజి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు.ఆదివారం ఆమె భర్త దూదిమెట్ల వెంకటేశ్వర్లు పుట్టినరోజును పురస్కరించుకుని గత ఎన్నో రోజులుగా పేదవారికి ఒక్క పూట ఆకలిని తీరుస్తున్న మనం సంస్థ ద్వారా వారికి అన్నదానం చేయడం ఎంతో తృప్తిని ఇచ్చిందని ఆమె అన్నారు.సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు చేస్తున్న కృషిని ఆమె అభినందించి వీరి సేవలకు ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలను అందించాలని ఆమె అన్నారు.ప్రతి ఒక్కరూ తమ జీవితాలలో ముఖ్యమైన రోజులను అనాథలు, అభాగ్యులకు అన్నదానం చేసి వారి ఆశీస్సులను పొందాలని సంస్థ నిర్వాహకులు కోరారు.




## కాంగ్రెస్ నాయకులు జానకి రాము లు కుమారుడి వివాహ మహోత్సవంకు హాజరైన దైద

<u>కేతేపల్లి( నకిరేకల్) ప్రభాతవార్త ఫిబ్రవరి 2</u>



కేతేపెల్లి మండలం కొండ కిందిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్నాయకులు కోట్ల జానకి రాములు ముదిరాజ్ కుమారుడి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి నల్గొండ జిల్లా దీదిలీళీ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, లీశీ పెరమళ్ళ శేఖర్, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మేరిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు,లగిశెట్టి శేఖర్, కోట్ల సైదులు, దొంతం జానయ్య, పాల్వాయి ప్రవీణ్, దొంత సురేష్,యానాలా సైదిరెడ్డి, విళీగి। అధ్యక్షుడు అంజన్ యాదవ్, మరియు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

<u>చిట్యాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త</u>



కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కెటాయింపులలో తెలంగాణ రాష్ట్రాన్ని చిన్న చూపు చూస్తున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను చిట్యాల లో ఆదివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ, యన్ డీ ఏ పక్షాల రాష్ట్రాల ప్రభుత్వాలకు బడ్జెట్ కెటాయింపులో పెద్ద పీట వేశారని విమ ర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, లడే రాములు, గుడిసె లక్ష్మి నారాయణ, మాదరబోయిన వెంకన్న, ఐతరాజు యాదయ్య, వీరమళ్ళ పార్వతమ్మ, ఏళ్ల మారయ్య, కిరణ్, చంద్రమోళి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గాజుల సుకన్య

**నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 2** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో జరిగిన పోతుల రాములు దేవయాని కూతురి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**దేవరకొండ, ఫిబ్రవరి02, ప్రభాత వార్త:** బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వాని విజ్ఞప్తి చేశారు. ఆదివారం పట్టణంలో బీసీ పొలిటికల్ జెఏసి యువజన విభాగం ఆధ్వర్యంలో ముఖ్య అతిథి హాజరై క్యాలండర్ ఆవిష్కరించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సమగ్ర కులగణన చేపట్టిందని, దాని ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు పెంచాలని కోరారు. బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోవడానికి ఈనెల 5వ తేదీన అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీల హృదయాల్లో కాంగ్రెస్ పార్టీ సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకుంటదని ఆశిస్తున్నామన్నారు. నామినేటెడ్ పదవుల విషయం లో కూడా బీసీ నాయకులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఈ విషయంపై బీసీ ఎమ్మెల్యేలు కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. త్వరలో భర్తీ చేయనున్న ప్రభుత్వ పదవులలోనైనా బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఈ సందర్భంగా ఆయన కోరారు. సింగిల్ విండో ఎన్నికల్లో డైరెక్టర్లకు రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వాలు అధ్యక్షులకు మాత్రం కల్పించలేదని, దీంతో రాష్ట్రమంతటా ఒకే సామాజిక వర్గం వారు ఆధిపత్యం చెలాయిస్తూ ఎస్సీ,ఎస్టీ, బీసీలను రాజకీయంగా అణచివేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో నైనా సింగిల్ విండో ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. బీసీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగడంతో పాటు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. బీసీలను ఐక్యం చేసేందుకు త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీల చైతన్య యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ యువజన జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు చింతపల్లి సతీష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి మల్లేష్, నియోజకవర్గ అధ్యక్షుడు చిక్కొండ సాయిరాం కురుమ, బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టపల్లి అనిల్, దేవరకొండ మండల అధ్యక్షులు పోతురాజు ధనరాజ్ యాదవ్, కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు కలగోని రమేష్, చింతపల్లి మండల అధ్యక్షులు గజ్జ నాగరాజ గౌడ్, చందంపేట మండల అధ్యక్షులు జిల్లా శివప్రసాద్, నేరేడుగొమ్ము అధ్యక్షుడు హరీష్ యాదవ్, శ్రీరాములు, సిద్ధు, పచ్చిపాల మహేష్, ఆంజనేయులు, శివ, తదితరులు పాల్గొన్నారు.



## బొల్లెద్దు యాదయ్యను పరామర్శించిన టిఆర్ఎస్ నేతలు

కట్టంగూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లెద్దు యాదయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆదివారం ఆయన నివాస గృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా యాదయ్య ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మండల టిఆర్ఎస్ నాయకులు పెద్ద బాల నరసింహగౌడ్ ఆర్థిక సహాయం అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బొల్లెద్దు యాదయ్యను పరామర్శించిన వారిలో టిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు చెవుగోని జనార్ధన్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీను, పెద్ద మాల బొల్లెద్దు నరసింహ, పార్టీ నాయకులు పోగుల నరసింహ, అయితగోని సైదులు, గోగు సైదులు, యర్కల మల్లేష్, పోగుల సాయికుమార్, అంతటి రమేష్, అంతటి సతీష్, జిల్లా యాదయ్య, ఎనమల్ల లింగయ్య, గోగు రామలింగయ్య, గోగు యల్లయ్య, గణేశ్, గోగు నాగరాజు, బొల్లెద్దు లక్ష్మీనారాయణ, గోగు శంకర్, గోగు పెద్ద రాంబాబు, తిరుపతయ్య, గోగు మహేష్, విష్ణు, ప్రశాంత్, గోగు బాలసైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**కట్టంగూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** నల్లగొండ జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం టేబుల్ క్యాలెండర్ ను ఆదివారం జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణాధికారి ఎన్.ప్రేమ్ కరణ్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి బి. శ్రీనివాస రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు జె.బాలరాజురెడ్డి, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పు రాంబాబు, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు, కట్టంగూర్ మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతి, కోశాధికారి జి.సుందరయ్య, కేతేపల్లి మండల పర్యవేక్షకులు భవాని, జిల్లా ఉపాధ్యక్షురాలు అండాలు, ఉపాధ్యక్షులు బి.రవికుమార్, సంయుక్త కార్యదర్శి చింత యాదయ్య, మహిళా ఉపాధ్యక్షులు పారిజాత, కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యం: పెద్ది బాలు గౌడ్

కట్టంగూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యమని పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మండల టిఆర్ఎస్ నాయకులు పెద్ద బాల నరసింహ గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన గోగు పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి భోగి పార్వతమ్మ కుటుంబాన్ని పరామర్శించి రూ 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు చెవుగోని జనార్ధన్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీను, పెద్ద మాల బొల్లెద్దు నరసింహ, పార్టీ నాయకులు పోగుల నరసింహ, అయితగోని సైదులు, గోగు సైదులు, యర్కల మల్లేష్ గౌడ్, పోగుల సాయికుమార్, అంతటి రమేష్, అంతటి సతీష్, జిల్లా యాదయ్య, ఎనమల్ల లింగయ్య, గోగు రామలింగయ్య, గోగు యల్లయ్య, గణేశ్, గోగు నాగరాజు, బొల్లెద్దు లక్ష్మీనారాయణ, గోగు శంకర్, గోగు పెద్ద రాంబాబు, తిరుపతయ్య, గోగు మహేష్, విష్ణు, ప్రశాంత్, గోగు బాలసైదులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలో విజేతగా

*దేవరకొండ, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:*



దేవరకొండ మున్సిపాలిటీ 18 వ వార్డు మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని అంజి గౌడ్ కుమారుడు హరివర్ధన్ గౌడ్ విశాఖపట్నంలో జరిగిన జాతీయ కరాటే పోటీలో విజేతగా నిలిచి బంగారు పతకం సాధించినట్లు ఆదివారం తండ్రి అంజి గౌడ్ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ హరివర్ధన్ గౌడ్ ను చరవాణి ద్వారా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ ఆకాంక్షించినట్లు అంజి గౌడ్ తెలిపారు.

# నల్లగొండ వార్త



## అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలి..

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** ఇటీవలి రోడ్డు విస్తరణ పనులలో భాగంగా నార్కట్‌పల్లి పటట్ణ కేంద్రంలో మొదలు పెట్టిన రోడ్ల పనులను పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలి పెట్టడంతో పట్టణ ప్రజలు, వాహనదారులు, అనేక ఇబ్బందులు పడుతున్నారని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు పూర్తి కానందువల్ల పట్టణంలో ప్రజలు దుకాణ దారులు దుమ్ము ధూళితో ఆరోగ్యపరంగా ఇబ్బందుల పాలవుతున్నారు. నల్లగొండ చౌరస్తాలో బైకుల మీద నుండి కింద పడిపోతున్నారు, పసునూరి దయాకర్ దుకాణం ముందు రోడ్డు దగ్గర గుంతలతో ప్రయాణికులు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గత 15 నెలల నుండి రోడ్డు విస్తరణ పనులు ఆగిపోయినవి, అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని నార్కట్ పల్లి పట్టణ, మండల ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అఖిలపక్ష కమిటీ సభ్యులు టిఆర్ఎస్ చిరుమర్తి యాదయ్య , పుల్లెంల ముత్తయ్య ,దుబ్బాక శ్రీధర్ , బిజెపి కొరివి శంకర్, నడింపల్లి శ్రవణ్, నోముల రాజు, సిపిఎం చింతపల్లి బయన్న, ఆమనగంటి ఐలయ్య, కొప్పు శ్రవణ్ సిపిఐ పెండ్యాల శంకరయ్య, వెంపటి శీను, శ్రీపతి స్వామి టిడిపి లింగాల యాదయ్య , చెన్నారపు సత్తయ్య ,చింత లక్ష్మణ్, ఎన్‌పిఎస్ కన్నెబోయిన నరసింహ ,గూడూరు అంజిరెడ్డి ,ప్రజాసంఘాలు, కుల సంఘులు ,గ్రామస్థులు తదితరులు.

## మందకృష్ణ మాదిగను కలిసిన మేడి ప్రియదర్శిని దంపతులు

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :*



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సామాజిక ఉద్యమకారుడు మందకృష్ణ మాదిగను పద్మశ్రీ అవార్డుకు కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన నేపథ్యంలో చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని దంపతులు ఆయనను ఆదివారం హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు చెప్పారు. మందకృష్ణ మాదిగకు దేశ నాలుగో అత్యున్నత అవార్డు అయిన పద్మశ్రీ అవార్డుకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణకు అండగా ఉంటామని ఆమె తెలిపారు.

## గుత్తాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఉరుమడ్ల నాయకులు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు హైదరాబాద్ ఫిల్మ్ నగర్ లోని తన నివాసంలో ఆదివారం జరిగాయి. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు నాయకులు, అభిమానులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాలతో సన్మానించి, కేకు కట్ చేయించి తినిపించారు. పుష్పగుచ్ఛం అందజేసి హృదయ పూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి.. ప్రజాపాలనలో భాగస్వామ్యం కావడానికి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సుంకరి వెంకన్న గౌడ్, క్రాంతి గౌడ్, ఉయ్యాల నరేష్ గౌడ్, సుంకరి కిరణ్, ఉపేందర్, అయితరాజు సాయి, ప్రభాకర్, బోయ సాయి, పాకాల మధు, గుత్తా తరుణ్ తదితరులు పాల్గొన్నారు



# నీలిమ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత హెల్త్ క్యాంపు

మోటకొండూర్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో నీలిమ హాస్పిటల్ వారి సౌజన్యంతో జరిగిన ఉచిత హెల్త్ క్యాంపు మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తేవడానికి మాజీ సర్పంచి వడ్డెబోయిన శ్రీలత ఆధ్వర్యంలో నీలీ మా హాస్పిటల్ వైద్య పరీక్షలు పేద ప్రజలకు అందుబాటులోకి వైద్యం చేసుకోవడానికి అవకాశం కల్పించే విధంగా హాస్పిటల్ వారితో ఉచిత హెల్త్ కార్డు 50 సబ్సిడీ వచ్చే విధంగా హెల్త్



కార్డులను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మరుమముల సదాశివుడు ,బోలగాని సత్యనారాయణ భాస్కరుని రఘునాధ రాజు ,హాస్పిటల్ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు తదితరు పాల్గొన్నారు

# విలేకరులు అరెస్ట్..పరారీలో చీఫ్ బ్యూరో

## -ఒక లాబ్‌ట్యాప్ మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం

## -మిర్యాలగూడ డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

విలేకరుల ముసుగులో ఓ సిఐని బెదిరించి 1లక్ష పదివేల నగదు వసూలు చేసిన కేసులో ఇద్దరు నిందితులను అదివారం మిర్యాలగూడ టూటౌన్‌పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి రాజశేఖర్‌రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.క్రైమ్‌మిర్రర్ డిజిటల్ పత్రికలో కొద్ది రోజులుగా పలువురు ప్రభుత్వ అధికారులను టార్గెట్ చేసి బెదిరింపు వార్తలు ప్రచురిస్తున్నారు. ఇదే క్రమంలో ఇటీవలమిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబును టార్గెట్ చేసి వీరగాధ టైటిల్‌తో వరుస కథనాలు ప్రచురించారు. ఈ వార్త కథనాలపై పోలీస్ ఉన్నతాధికారులు డిపార్ట్‌మెంటల్ విచారణ చేయగా ఎలాంటి అధారాలు లభించలేదు. ఇదే క్రమంలో క్రైమ్ మిర్రర్ చీఫ్‌బ్యూరో అనంద్‌కుమార్, జిల్లా స్టాఫ్‌రిపోర్టర్ తుప్పరి రఘు, మాడ్గులపల్లి విలేకరి పేరబోయిన అంజనేయులులు ముగ్గురు కలిసి సిఐ వీరబాబును రూ.5లక్షల నగదును డిమాండ్ చేసినట్లు తెలిపారు. వరుస వార్త కథనాలతో అందోళణకు గురైన సిఐ వీరబాబు రెండు లక్షలు ఇచ్చేందుకు ఒప్పుకున్నాడు. ఇందులో లక్షా పదివేల నగదును తన మిత్రుని సహాయంతో జనవరి 24న అంజిబాబుకు ముట్టజెప్పారు.ఇందులో పదివేలు అంజిబాబు తీసుకొని



లక్షరూపాయలను జిల్లా స్టాఫ్‌రిపోర్టర్ రఘుకు ఇచ్చాడు. రఘు 15వేల నగదు తీసుకొని మిగతా 85వేలను చీఫ్‌బ్యూరో అనంద్‌కుమార్‌కు ఫోన్‌పే ద్వారా నగదు బదిలీ చేశారు. సిఐ వీరబాబును బెదిరింపులకు గురిన చేసిన అధారాలతో పాటు నగదును స్వీకరించిన పూర్తి అధారాలు సేకరించిన పోలీసులుఅదివారం రఘు, అంజనేయులు ఇద్దరిని అదుపులోకి తీసుకోగా మరో నిందితుడు అనంద్‌కుమార్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారి నుండి ఒక లాబ్‌ట్యాప్, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనంచేసుకోగా, ఈ ముగ్గురి నిందితులపై నల్లగొండ టూటౌన్‌లో వైద్య అరోగ్యశాఖ ఉద్యోగి, నాగార్జునసాగర్‌లో ఓ ఫారెస్ట్ అధికారిని బెదిరించినట్లు మొత్తం 4 కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. బాదితుల ఫిర్యాదు మేరకు విచారణ జరుగుతుందని, బెదిరింపులకు గురైన బాధితులు ఎవరైనా ఉన్నట్లయితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని డిఎస్‌పి రాజశేఖర్‌రాజు కోరారు. ఈ సమావేశంలో టూటౌన్ సిఐ నాగార్జున ఉన్నారు.

# వైభవంగా వసంత పంచమి అభిషేకములు

మేళ్లచెరువు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో , శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న కోదండ రామాలయంలో, వేణుగోపాలస్వామి ఆలయంలో ఆదివారం సరస్వతిదేవి ఆవిర్భవించిన, పుట్టిన రోజు సందర్భంగా మాఘ వసంత పంచమి సందర్భంగా అభిషేకములు, వసంత పంచమిపూజలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర చ్నలు,పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల



భానుకిరణ్‌శర్మ, నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచం ద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివా చ రాజగోపాలంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిగూడెంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో సంస్థాన్‌నారాయణపురం మండలాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షలతో మల్లారెడ్డిగూడెంలో ఆదివారం సిసి రోడ్ల నిర్మాణ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజా పాలనలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం కోసం నిరంతరం పాటుపడుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కరంటోతు శ్రీనివాస్, డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ, నోముల మాధవరెడ్డి, ఏపూరి సతీష్, పానుగోతు బాలు నాయక్, జినుకల మారయ్య, నర్రి ఐలయ్య, కర్తల సాయిలు, వీరమల్ల స్వామి, చలమల్ల నర్సింహారెడ్డి, ఐతరాజు రాములు, మార్కండేయులు, లింగస్వామి, మహేస్, నాగరాజు, అంజిరెడ్డి, మీనయ్య, లింగస్వామి, శ్రావణ్, రమేష్, సముతల, పంతంగి లింగస్వామి, నరేస్, గోపాల్, కృష్ణ తదితరులున్నారు.

# వ్యవసాయశాఖలో మామూళ్ల జోరు

## ఒక్కో ఫెర్టిలైజర్,ఎరువుల షాపునుండి రూ.10వేలు వసూలు చేయండి...

**చండూరు,2ఫిబ్రవరి,ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖకు తెగులు అంటుకుంది. ఎప్పటి కప్పుడు నిఘా పెట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చూడాల్సిన అధికారులే మామూళ్ల మత్తులో వ్యాపారస్తుల నుండి ఏడాదికి 10వేల రూపాయలకు పైగా మామూలు తీసుకొని అధికారులకు ముట్టజెబుతున్నట్లు తెలుస్తోంది.ఇటీవల డివిజన్ పరిధిలోని 120కిపైగా ఎరువుల దుకాణాలనుండి ఒక్కో దుకాణం నుండి 10వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది.దీనికి ఒక అధికారి ఉంటూ చూసుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతుంది."మా పెద్దసారు కారు కొనుగోలు చేయాలనుకుంటున్నాడు" కనుకనే మీరందరూ ఒక్కో దుకాణం నుండి 10వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.రైతు శ్రేయస్సు కోసం ప్రజా ప్రభుత్వం పని చేస్తుంటే,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అధికారులే ఇలాంటి మామూళ్లకు వసూళ్లకు పాల్పడటం చూసి రైతులు అసహానం వ్యక్తం చేస్తున్నారు. సంబందిత అధికారులు స్పందించి మామూళ్ల వసూలు నిలిపివేసే విదంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రజా సమస్యల పట్ల అంకిత భావంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు మహమ్మద్ లాయక్ అలీ ఆధ్వర్యంలో నూతన 2025 సంవత్సరం క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉద్యోగస్తులు మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి జగన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అజయ్ హుస్సేన్, రాష్ట్ర కోఆర్డినేటర్ జమాల్ షరీఫ్,ఫరాతుల్లా బియబాని ముజఫర్, అలీ బాబా మిస్బావుద్దిన్, మహమ్మద్ అప్రోచ్, ఖయ్యూం జాఫర్, ఉద్దీన్ సలీం, సలీం పాషా, అక్బర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాజపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



రాజాపేట మండలంలోని పారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2006 2007 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి ప్రారంభించారు. ఉపాధ్యాయులను శాలువాలు, మెమొంటో లతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ గోవర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడు మంచి స్థాయిలో స్థిరపడ్డప్పు డే ఉపాధ్యాయులకు గురుదక్షిణం ఇచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు పాఠశాలలో బాల్య స్మృతులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు శిరీష, హరి శంకర్, ప్రకాష్, విద్యారాణి, గౌసుద్దిన్, కమలాకర్ ,శ్రీనివాస్ రామచందర్ ,రామ్ రెడ్డి, సుదర్శన్, మహి పాల్, సిద్ధులు, చంద్రమౌళి, సహనా బేగం, విద్యార్థులు మోతుపల్లి నవీన్ కుమార్, మోటి రాజు, కాలే మహేష్, సిద్ది రాజు, చరణ్, భూపతి బాలరాజు, మంగ, బాలమణి, జ్యోతి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు చేయటమే మై హోం ప్రధాన ఆశయం

మేళ్లచెరువు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

స్థానిక ప్రాధమిక పాఠశాల ఆవరణలో ఆదివారం మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్‌వారు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రారంభసభలో మైహోం వైస్ ప్రెసిడెంట్ ఉత్తమ్‌సింగ్ మాట్లాడుతూ స్థానిక ప్రజలకు పలు విధాలుగా మేలు చేయటమే మైహోం ప్రధాన ఆశయమని అన్నారు. సుమారు 600 మం దికి ఉచిత వైద్యం, ఉచిత మందులను అందజేశారు. టిబి హారేగేదేశ్‌జీటేగా పథకం గురించి వివరించారు. ఈ కార క్రమాల్లో ఖమ్మం వినాయక సూపర్ స్పెషాలిటీ హాస ్పటల్ వైద్యులు ప్రశాంతి, మహర్షి, ఉదయ్, మై హోం అధికారులు డాక్టర్ నాగేశ ్వరరావు,సాం యకిరణ్,అప్పలరాజు,నరేష్,శ్రీనివాస్‌తోపాటు స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామపెద్దలు,వైద్య సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాజాపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



రాజాపేట మండలంలోని పారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2006 2007 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి ప్రారంభించారు. ఉపాధ్యాయులను శాలువాలు, మెమొంటో లతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ గోవర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడు మంచి స్థాయిలో స్థిరపడ్డప్పు డే ఉపాధ్యాయులకు గురుదక్షిణం ఇచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు పాఠశాలలో బాల్య స్మృతులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శిరీష, హరి శంకర్, ప్రకాష్, విద్యారాణి, గౌసుద్దీన్, కమలాకర్ ,శ్రీనివాస్ రామచందర్ ,రామ్ రెడ్డి, సుదర్శన్, మహి పాల్, సిద్ధులు, చంద్రమౌళి, సహనా బేగం, విద్యార్థులు మోతుపల్లి నవీన్ కుమార్, మోటి రాజు, కాలే మహేష్, సిద్ధి రాజు, చరణ్, భూపతి బాలరాజు, మంగ, బాలమణి, జ్యోతి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో,యువతను,ఉపాధి సంక్షోభాన్ని విస్మరించిన కేంద్రం

మాడుగులపల్లి, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త.



సంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 కేంద్ర బడ్జెట్ లో యువతను, ఉపాధి సంక్షోభాన్ని విస్మరించిందని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను మాట్లాడారు .కేంద్ర బడ్జెట్ దేశవా ్యప్తంగా ఉన్న లక్షలాది మంది నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, బడ్జెట్ ను, కేటాయించ కుండా .ఈ బడ్జెట్ యువతకు ఉపాధి కల్పన పట్ల స్పష్టమైన నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేసిందన్నారు.ఈ బడ్జెట్ లో అత్యంత స్పష్టమైన లోపం నిరుద్యోగం పై పూర్తి నిశ్శబ్దం నిరుద్యోగం మరియు నిరుద్యోగిత సంక్షోభం ఉన్నప్పటికీ ఆర్థిక మంత్రి తన బడ్జెట్ లో నిరుద్యోగం అనే పదాన్ని ఒక్క సారి కూడా ప్రస్తావించకపోవడం ఈ దేశ నిరుద్యోగ యువత పైన వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.దేశ యువత నైపుణ్యాభివృద్ధికి కేంద్ర బడ్జెట్ లో కేటాయింపులు లేకపోవడం బాధాకరం అన్నారు. 2025 కేంద్ర బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా ఉంది తప్ప యువతకు,సామాన్య ప్రజలకు న్యాయం చేకూరేవిధంగా లేదని ఆరోపించారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చి ఉద్యోగాలు ఇవ్వకపోగా ప్రతి ఏటా కేంద్ర బడ్జెట్ లో నిరుద్యోగ యువతకు నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర విభజన హామీలకు ఎలాంటి నిధులు కేటాయించకుండా మరోసారి మోసం చేసిందని తెలిపారు.నిరుద్యోగులను విస్మరించిన బడ్జెట్ ను నిరసిస్తూ దేశవ్యాప్తంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## బస్సు ఏర్పాటుకు సహకారం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ఫిబ్రవరి 7వ తారీకున హైదరాబాదులో తలపెట్టిన మాదిగల లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి మండల ఎంఆర్పిఎస్ నాయకుల కోరిక మేరకు తన వంతు సహకారంగా మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ సహాయంగా( 1బస్సు )ఏర్పాటు చేశారు.ఆయనకు మాదిగ కులస్థుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ మండల నాయకులు శాలువాలతో సన్మానం చేశారు.



## లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### -టీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ఈనెల 7న హైదరాబాద్‌లో జరిగే 1000 గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని మాదిగలందరూ హాజరై విజయవంతం చేయాలనిటీ ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులు కోరారు. మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో మాదిగల ఐక్యవేదికఆధ్వర్యంలో సన్నాక సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగలందరూ ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరు డప్పు చేతబోనిహైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో నూగవంగ కాశయ్య, కందులలక్ష్మయ్య, బీమలపాటి వెంకటయ్య, బొంగరాల మట్టయ్య, నూకవంగ శ్రీనివాస్, పోలేపల్లి వెంకటయ్య, అమరారపు రాంబాబుతదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కత్తుల సైదులు

, మాడుగులపల్లి, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త.



గత ఆరు నెలలుగా డిప్యూటీ తహసీల్దార్ లేక రెవెన్యూ కార్యాలయం లో, ప్రజా సంక్షేమ పథకాల ఎంపిక, ప్రజా పాలన దరఖాస్తూల పరిశీలన, పని భారం, తహసీల్దార్, ఆర్ ఐ ల పై పడుతుండటం,గ్రామాల లో, స్పెషల్ ఆఫీసర్ లు గా, అధికారులు ఉండ గా, మాడుగులపల్లి మండలానికి డి టీ లేక, పని భారం ఇతర అధికారుల మీద పడుతుండ డంతో, శనివారం నాడు మాడుగులపల్లి మండలానికి, నూతన డిప్యూటీ తహసీల్దార్ గా, బాధ్యత లు స్వీకరించిన కత్తుల సైదులు,ఈ సందర్భంగా కార్యాలయ, ఇంచార్జి డి టీ శ్రీదేవి, ఆర్ ఐ లు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.

## పరామర్శించి.. ఆర్థిక సాయం అందజేసి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన గోలి సత్తయ్య ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులు ఆదివారం నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహా గౌడ్ హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతి ప్రకటించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, శంభులింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అరూరి నర్సింహా, ఆంజనేయస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గోలి గణేష్, మాజీ వార్డు సభ్యురాలు అంతటి శోభ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిరగోని శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ సలహాదారులు పబ్బుగిరి ప్రసాద్, నాయకులు ఏనుగు సుధాకర్ రెడ్డి, కాటం సత్తయ్య, దేశబోయిన మల్లేష్, అంశల శ్రవణ్, గోలి శంకరయ్య, గుండెపూరి చంద్రయ్య, వట్టిపల్లి మల్లేష్, చెరుకు నాగరాజు, గోలి మహేష్, అరూరి పాండు, గోలి నరేష్, గోలి రాజు, వడ్డేపల్లి శివకుమార్, ఎస్ కే జహంగీర్, అరూరి శివ, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు



## మిర్యాలగూడ వార్త

## ఎస్సీసెల్ మండల అధ్యక్షులుగా కుక్కల సురేష్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కుక్కల సురేష్ నియామకయ్యారు. రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామిలు జారీ చేసిన నియామకపత్రాన్నిఆదివారం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, పిసిసి సభ్యులుపగిడి రామలింగయ్యయాదవ్, చిర్రుమర్రి కృష్ణయ్య, పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సి రెడ్డి, మేడ సురేందర్‌రెడ్డి, పొదిల వెంకన్నయాదవ్,మెరుగు శ్రీనివాస్, మండల అధ్యక్షులు బసవయ్యగౌడ్, మండల ప్రధానకార్యదర్శి బొంగరాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ కార్యవర్గం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణ టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.పట్టణ అధ్యక్షుడిగా పందిరి రాంబాబుని మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ప్రధానకార్యదర్శిగా జానకిరామ్,కోశాధికారిగా గోగు శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాంబాబు నూతన కార్యవర్గ సభ్యులనుసన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారుగా చున్న, వెంకన్న, ఉపాధ్యక్షులుగాసతీష్‌రెడ్డి, ప్రశాంత్, కిష్టారెడ్డి, కార్యదర్శులుగా ఎస్‌కె జాని, రవి, ఎస్‌కె బషీర్, నాగయ్య, సుధాకర్, నాగార్జునలుపాల్గొన్నారు.

## నర్సరీ నిర్వాహకులకు విత్తనాలు బహూకరణ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ ప్రేమికుడు అవిరెండ్ల సందీప్ అధ్వర్యంలో సేకరించిన విత్తనాలను అందజేశారు. మిర్యాల గూడ మండలం కాల్వపల్లి గ్రామానికి ఇస్లావత్ కిషన్‌నాయక్ నర్సరీ ఏర్పాటు చేసి 3 లక్షల విత్తనాలు సేకరణ ప్రారంభించారు.విషయం తెలిసిన సందీప్ తన మిత్ర బృందంతో కలిసి సుమారు 5వేల మేరకు చింత, పొగడ, ఊసిరి, సీతాఫలం విత్తనాలను అందిస్తున్నట్లుపేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు చొరవ చూపాలని కోరారు. వేసవి ఎండలు తీవ్రత తగ్గించేలా స్లాబ్ ఇల్లు మిద్దె తోటల పై మొక్కలుపెంచాలన్నారు. వికలాంగుడైన కిషన్‌నాయక్‌కు ఫించన్ ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ రూహిద్, కనక, శ్రీను, కందికంటి,రాజశేఖర్, దైద పవన్, ఉబ్బపల్లి పవన్, శ్రీను, ఇస్లావత్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

# 2 వేల వాసవి క్లబ్ లతో 100 కోట్ల సేవా కార్యక్రమాలు

*నేరేడుచర్ల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

వాసవి క్లబ్ అంతర్జాతీయంగా ఈ సంవత్సరం 2 వేల క్లబ్బులతో 100 కోట్లసేవాకార్యక్రమాలుచేపట్టనున్నట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ దొంతు పాండురంగయ్య తెలిపారు, ఆయన ఆదివారం నేరేడుచర్ల లో వాసవి క్లబ్ ఆఫీస్ బేరర్ల ట్రైనింగ్ సెమినార్ లో ముఖ్యఅతిథిగాపాల్గొనిమాట్లాడుతూ వాసవి క్లబ్ 31 జిల్లాల్లో 2 వేల క్లబ్బులలో ఒక లక్ష సభ్యులు ఉన్నారని పేర్కొన్నారు, వాసవి వనిత క్లబ్బులు మానవత్వంతో కూడిన సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు, ఈ సంవత్సరం ఆరు రకాల సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్దేశించినట్లు ప్రతి ఒక్కరు రోజుకు ఒక మొక్క చొప్పున 100 మొక్కలు నాటాలని, కవల పిల్లల సమ్మేళనం, బాలికలకు సుమారు ఒక వెయ్యి సైకిళ్లను పంపిణీ చేయాలని, 2 లక్షల నోటు పుస్తకాల పంపిణీ,2100 అడుగుల పొడవైన జాతీయ జెండా ఆవిష్కరణ, వాసవి క్లబ్ ఆవిర్భావ దినోత్సవం అయిన అక్టోబర్ 1న వాసవి లోగో తో లక్ష బెలూన్ల ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించడానికి లక్ష్యంగా సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు, ఈ కార్యక్రమాలే కాకుండా ఆయాస్థానిక క్లబ్బులు శాశ్వత తాత్కాలిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు, నేడు వాసవి వనిత క్లబ్బుల అధ్యక్షులకు కార్యదర్శులకు కోశాధికారులకు బాధ్యతలు, విధులు



,చేపట్టవలసిన సేవా కార్యక్రమాల గురించి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ, కోశాధికారి వెంపటి శబరినాథ్, అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు రుద్రంగి రవి శశి, వైస్ గవర్నర్లు బండారు వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి రాము, వీరవల్లిసతీష్, విజయలక్ష్మి, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ లు గుడుగుంట్ల విద్యాసాగర్, కలకోట లక్ష్మయ్య, డిస్టిక్ పి ఆర్ ఓ గరిణె అరుణకుమారి, అమ్మకు గౌరవం జిల్లా ఇంచార్జ కందిబండశ్రీనివాసరావు, సాంప్రదాయాలు పండుగలు ఇన్ చార్జి వీరవల్లి శ్రీలత, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఐతా సుమంత్, మాజీ అధ్యక్షుడు మా శెట్టి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## బ్రీడింగ్ చెక్కర్స్ వేతనాలు విడుదల చేయాలి

*,హుజూర్‌నగర్ టౌన్,ఫిబ్రవరి 2,*

ప్రభాతవార్త :బ్రీడింగ్ చెక్కర్స్ కు పది నెలలు గా జీతాలు అందక ఆర్థిక ఇబ్బం దులు పడుతున్నామని వెంటనే వేతనం బకాయి జీతాలు విడుద ల చేయాలని వారు డిమాండ్ చే శారు. ఆదివారం హుజూర్ నగర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యా పేట డిఎం హెచ్ వో కార్యాలయం లో మలేరియా విభాగం నందు బ్రీడింగ్ చెక్కర్స్ గా విధులు 3నిర్వహించామని తెలిపారు సీజనల్ వ్యాధులు ప్రబలే సమయంలో జూలై నుండి డిసెంబర్ మాసం వరకు ప్రతి ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో దోమలు ప్రబలకుండా స్ప్రేను పిచికారి చేసి దోమల వ్యాప్తిని అరికట్టడానికి తమ సేవలు వినియోగించుకున్నారని తెలిపా రు.డెంగ్యూ నివారణకే కాకుండా మలేరియా, ఫైలేరియా చికున్ గునియా, జపనీస్ మెదడు వాపు నీటి ద్వారా వచ్చే వ్యాధులు, అన్నిరకాల తట్టు, వైరల్ ఇన్‌ఫె క్షన్ల వ్యాప్తిని అరిక ట్టేందుకు కూడా పనిచేసి నట్లు తెలిపారు. సంవత్సరానికి 5 నెల ల విధులు నిర్వహించామ ని తెలిపారు 2023, 2024 సంవత్సరాలలో 10



నెలలు పని చేశామని నెలకి రూ 10,000 రూపాయల చొప్పున లక్ష రూపా యల వేతనాలు అందాల్సి ఉంద ని తెలిపారు. సూర్యాపేట జిల్లా లో 18 మంది బ్రీడింగ్ చెక్కర్స్ గా విధులు నిర్వ హిస్తున్నట్లు తెలి పారు.తమ సమస్యను ఉన్నతా ధికారులకు ఎన్నిసార్లు నివేదించి న బడ్జెట్ లేదని చెబుతున్నారని తెలిపారు ఆర్థిక ఇబ్బందుల్లో కొ ట్టు మిట్టాడుతున్న తమకు ఎలా గైనా జీతాలు విడుదల చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో కోళ్లపూడి రాజేష్, తాటి కొండ అఖిల్,నరేందర్ రామ్మూర్తి, రఘు, శ్రవణ్,నవీన్ గణేష్ పాల్గొ న్నారు.

## హుజూర్ నగర్ లైట్ మోటార్స్ డ్రైవర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ నియోజకవర్గ లైట్ మోటార్స్ డ్రైవర్స్ యూని యన్ ఎన్నిక ఆదివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులుగా చామకూరి అంజి గౌడ్ తోపాటు ఉపాధ్యక్షులుగా గోకికార్ రాము, ఎస్కే ముస్తఫా, ప్రధాన కార్యద ర్శిగా నర్సింగు సైదులు, సహాయ కార్యదర్శిగా మల్లేపల్లి విజయ్, కోశాధికారిగా వేముల రాంబాబు ల తో పాటు కితా వీరబాబు, వాసు, నందిగామ నరసింహ రావు సాయి, గౌస్, వెంకటరెడ్డి, సతీష్ లు ఏడుగురిని కార్యవర్గ సభ్యు లుగా ఎన్నుకోవడం జరి



గింది. ఈ సందర్భంగా లైట్ మో టార్స్ డ్రైవర్స్ యూనియన్ నూత న అధ్యక్షుడిగా ఎన్నికైన చామ కూరి అంజి గౌడ్ మాట్లాడుతూ లైట్ మోటార్స్ డ్రైవర్స్ సమస్య ల పరిష్కా రాని కి కృషి చేస్తాన ని తెలిపారు అర్హులైన డ్రైవర్ల అందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వా న్ని కోరారు. డ్రైవర్ సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు డ్రైవర్లు పాల్గొన్నారు.

## కార్మిక"పేదల" వ్యతిరేక బడ్జెట్

*హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి02, ప్రభాతవార్త:*

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన 20252026 బడ్జెట్ పేద ప్రజలకు వ్యతిరేకంగా ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ విమర్శించారు. ఆదివారం మండల పరిధిలోని అమరవరం లో ఆయన మాట్లాడుతూ ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్ పథకంలో సంవత్సరానికి 200 పని దినాలు కల్పిస్తూ రోజుకు కూలి రూ 600 ఇవ్వాలని దేశవ్యాప్త పోరాటాలు చేసినా విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పథకానికి కనీస బడ్జెట్ కూడా పెంచలేదని గత ఏడాది కేటాయించిన 63 వేల కోట్లు మాత్రమే ఉన్నదని అన్నారు . పట్టణ ప్రాంతాలలో పేదల సంఖ్య కూడా వేగంగా పెరుగుతుందని వారికి పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించాలని విన్నవించినా బడ్జెట్ లో ఆ ప్రస్తావనే లేదన్నారు . భవిష్యత్తులో ఈ పథకాన్ని రద్దు చేయడానికి ఆలోచిస్తున్నట్లు ఉన్నారని ఆవేద న వ్యక్తం చేశారు . రైతుల సమస్యలు, కనీస మద్దతు ధర ల కోసం రైతాంగం పోరాటం చేస్తున్నా అవేమీ పట్టించ కోకుండా కార్పొరేట్ సంస్థలకు



మోకరిల్లారని విమర్శించారు . విద్యా వైద్యారంగాలకు మొండి చేయి చూపి ఇది పేదల బడ్జెట్ అని ప్రధాని మోడీ ప్రచారం చేస్తున్నారని అన్నారు . రాష్ట్రం నుంచి 8 మంది బిజెపి ఎంపీలు ఉండి ఏమి సాధించారో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు .ఈ బడ్జెట్ను వ్యతిరేకించాలని ప్రజలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో తేనె సీతారాములు, షేక్ సైదా ,తేనె లింగమ్మ ,పోసనబోయిన గోవిందమ్మ ,షేక్ బాల సైదులు ,దుబా,వెంకయ్య, చిలకమ్మ ,వీరమ్మ ,సైదమ్మ ,కనకదుర్గ పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడలో రాణిస్తున్న చెరుకు అఖిల్

*బీబీనగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*

మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన చెరుకు బాలరాజు గౌడ్ కుమారుడు చెరుకు అఖిల్ గౌడ్ క్రికెట్ క్రీడల్లో రాణిస్తున్నందుకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. గ్రామంలో గత ఆరు సంవత్సరాలుగా వరుసగా నిర్వహిస్తున్న వెంకిర్యాల ప్రీమియర్ లీగ్ (విపిఎల్) భాగంగా ఈ సంవత్సరం జరిగిన విపిఎల్ లో టైగర్ టైటాన్స్ తరఫున ఓపెనర్ గా దిగి 43 బంతుల్లో 11 సిక్సులు, 10 ఫోర్లతో, 116 పరుగులు సాధించి నాటౌట్ గా నిలిచి జట్టు విజయానికి దోహదపడిన అఖిల్ గౌడ్ పలువురు అభినందించారు. తన కుమారుడు సాధించిన విజయంపై ఎంతో సంతోషంగా ఉందని బాలరాజు గౌడ్ అన్నారు. గ్రామస్తుల సహకారంతోపాటు ప్రభుత్వం సహకరించాలని కోరారు.



## హుజూర్ నగర్

# ఆరుపదుల వయసులో ఆహ్లాదం

### 50 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు

*గరిడేపల్లి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :6*



పదుల వయసులో 50 ఏళ్ల తర్వాత ఆ విద్యార్థులు.... ఒకే వేదికపై కలుసుకున్నారు నేడు తాతలు అమ్మమ్మలు నాయనమ్మలుగా పాత్రలకు చేరిన ఈ తరుణంలో చిన్ననాటి మిత్రులను ఒకే చోట అందరిని కలిస్తే ఎలా ఉంటుంది. మండల కేంద్రమైన గరిడేపల్లిలో 50 ఏళ్ల తర్వాత చిన్ననాటి మిత్రులందరినీ కలిసేందుకు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. 1974 75 ఏడవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ బ్యాచ్ లో అందరూ ఆరు పదులు దాటిన వారే కావటం విశేషం. వీరందరూ ఒకే చోట కలిసేందుకు ఏడాదిగా చేసిన ప్రయత్నం ఎట్టకేలకు ఫలించి అందరిని ఒకే వేదిక పైకి తీసుకొచ్చింది. ఇంకేముంది కలిసిన మరుక్షణం అందరూ ఎంతో సంతోషం ఆహ్లాదకరమైన వాతావరణంలో ఒకరినొకరు ఎంతో ఆప్యాయంగా పలకరించుకున్నారు. నేడు తాము ఏ స్థాయిలో ఉన్న ఎలాంటి ఉన్నత స్థితిలో ఉన్న ఆనాడు మాకు విద్యను అందించిన ఉపాధ్యాయు లే కారణమని వారు గుర్తు చేశారు. మా భవిష్యత్తు తీర్చిదిద్దుకునే సమయం వచ్చినప్పుడు మాకు బోధించిన ఉపాధ్యాయుల సలహాతో మేము నేడు ఉన్నత స్థితిలో రాణిస్తున్నామని కొంతమంది పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను మధుర స్మృతులను వేదికపై నుంచి తోటి మిత్రులతో పంచుకున్నారు. మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆరు పదుల వయసు దాటిన ఈ సమయంలో ఇలా పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం మాకు ఎంతో సంతోషాన్ని కలగచేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పోలిశెట్టి అంజయ్య, ముచర్ల గంగాధర్, ముచ్చర్ల చిన్న నరసింహారావు, వేనేపల్లి నరసింహారావు, బండ సత్యనారాయణ రెడ్డి, లక్ష్మి, చంద్రకళ, చందా యాదగిరి, జాన్సన్ కుక్కునూరు వెంకటేశ్వర్లు (ఎమ్మెల్యే), కీసరి రామారావు, బండ వెంకటమ్మ, భారతమ్మ , ఎడవెల్లి అమృతా రెడ్డి తో పాటు సన్మాన గ్రహీతలైన ఉపాధ్యాయులు పెరుమాళ్ళ రామ్మూర్తి, అలుగుబెల్లి లక్ష్మారెడ్డి, రాగిరెడ్డి అమృతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

*రామన్నపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

సైబర్ నేరాలపట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని రామన్నపేట ఎస్సై సురేందర్ అన్నారు. ఆదివారం స్థానిక మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. అపరిచిత వ్యక్తుల ద్వారా ఫోన్ వస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అజిమద్, లింగస్వామి, కృష్ణమూర్తి, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని అందత్వ నివారణ పొందండి

*వలిగొండ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని అందత్వ నివారణ పొందండని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కుంభం ట్రస్ట్ ఆధ్వర్యంలో పినిక్స్ ఫౌండేషన్ శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ హైదరాబాద్ సౌజన్యంతో స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిర ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని కుంభం ట్రస్ట్, పినిక్స్ ఫౌండేషన్ వారిని కొనియాడారు. ఉచిత కంటి వైద్య శిబిరాలనే కాకుండా మునుముందు అనేక రకాలైన వ్యాధుల నివారణకు కూడా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నిరుపేదలకు ఆరోగ్య సమస్యలు తీర్చాలని సూచించారు. కుంభం ట్రస్ట్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి మాట్లాడుతూ కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు, అవసరమైన వారందరికీ కంటి ఆపరేషన్లు చేయించి సురక్షితముగా తమ ఇండ్లకు చేరవేస్తామని, ఆసుపత్రిలో ట్రస్ట్ సభ్యులు దగ్గరుండి సేవలు అందిస్తారని, ఎలాంటి దిగులు చెందవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పీనిక్స్ ఫౌండేషన్ అధినేత



అవినాష్, భువనగిరి మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే తనయుడు శ్రీరామ్ రెడ్డి, నాయకులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, కుంభం వెంకట పాపిరెడ్డి, నారాయణరెడ్డి, గరిసె రవి, చిలుకూరి సత్తిరెడ్డి, బత్తిని లింగయ్య, సహదేవ్, కొండూరు సాయి, భాస్కర్, కాసుల వెంకన్న, బద్దం సంజీవరెడ్డి, నీరజ రెడ్డి, పలుసం సతీష్, గంగాపురం సతీష్, బోళ్ళ శ్రీనివాస్, ఎమ్మె మల్లేశం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇది బీహార్ ఎన్నికల బడ్జెట్

*భువనగిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :*

కేంద్రప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ బిహార్అసెంబ్లీ ఎన్నికల్లో ప్రయోజనం పొందడం కోసం రూపొందించినట్లు ఉందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఆదివారంఅయన భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి కూడా బిజెపి అధికారంలో ఉండగా రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండి కెసిఆర్ నియంత పోకడతో నరేంద్ర మోడీకి ఏనాడు కూడా ప్రోటోకాల్ ప్రకారం ప్రధానమంత్రి నీ స్వీకరించలేదన్నా రు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలకు , పేరుకే మున్సిపాలిటీలుగా మార్చుకున్నం కానీ ,కేంద్రం నుండి ఎలాంటి గ్రాంట్స్ మంజూరు చేయలేదన్నా రు.10 సంవత్సరాల నుండి కేసీఆర్ కు మోడీకి సఖ్యత లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వంతో అనేకసార్లు నిధుల మంజూరు కొరకు విశ్రమించని ప్రయత్నం చేశారన్నా రు. గుజరాత్ మోడల్ గా చేసుకున్నారని, అదేవిధంగా రాజకీయాలకు అతీతంగా రేవంత్ రెడ్డి అడిగితే ఇపుడు బడ్జెట్ లో తెలంగాణకు చోటు కల్పించలేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం వైఖరి పై దుమ్మెత్తి పోశారు .విభజన



హామీలు కూడా అమలు చేయలేదని, కేంద్రానికి డిల్లీ బీహార్ ఎన్నికలు కనిపిస్తునాయేతప్ప మిగతా రాష్ట్రాలు, తెలంగాణ రాష్ట్రం కనిపించడం లేదన్నా రు. మూసి ప్రక్షాళన కోసం అడిగిన ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం శోచనీయమన్నారు. తెలంగాణకు అన్యాయం జరిగిందని కోడై కూస్తున్న బిజెపి ఎంపీలు నోరు మూసుకుని కూర్చోడం దురదృష్టకరమన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ జనారంజక బడ్జెట్ నని జబ్బలు గుద్దుకుంటున్నా రే తప్ప వారికి బడ్జెట్ లో తెలంగాణాకు జరిగిన అన్యాయం గుర్తుకు రాకపోవడం బాధాకరమన్నారు. రేపటి నుంచి జరిగే చర్చలో బిజెపి ఎంపీలు తెలంగాణకు రావలసిన నిధులపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తో పాటు ఇతర నేతలు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :*



పట్టణం కేంద్రంలోని స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కెఎంఆర్ సురక్ష ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యజమాన్యం కాయితీ వెంకట్ రెడ్డి. మాట్లాడుతూ చిన్న పిల్లలకు భువనగిరిలో ఎన్నడూ లేని విధంగా అన్ని సేవలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డా ఆర్చిత రెడ్డి. డా పి. మేఘ .కాయితీ మణికంత్ రెడ్డి అవైస్ చిస్తీ. గోంగూడి మహేందర్ రెడ్డి. ఎనబోయినా ఆంజనేయులు. చింతల క్రిష్టయ్య.పోతంశెట్టి వెంకటేశ్వర్లు. కూర వెంకటేష్. కైరంకొండ వెంకటేష్ తదితరులు పాల్గున్నారు.

# గీత కార్మిక సంఘం ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడిగా బత్తిని నరేష్ గౌడ్

*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*



సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులుగా బత్తిని నరేష్ గౌడ్, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శిగా పచ్చిమట్ల మాధవి గౌడ్ ను ఆదివారం ఏకగ్రీవంగా నియ ామితులయ్యారు. ఈ మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ నియామక పత్రాలను వారికి అందజేశారు. సంఘాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో యువకుడైన బత్తిని నరేష్ గౌడ్ ను నియమించినట్లు చెప్పారు. తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటామని, ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ సంఘ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. బత్తిని నరేష్ గౌడ్ నియామకం పట్ల పలువురు గౌడ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల మల్లేష్ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల పరుశురాములు గౌడ్, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు పంజాల విజయ గౌడ్, మండల గౌరవ అధ్యక్షులు హనుమంతు గౌడ్, మండల అధ్యక్షులు మెరుగు మల్లేష్ గౌడ్, రేగటి యాదగిరి గౌడ్, ముద్దసాని సిద్ధులు గౌడ్, పచ్చిమట్ల బాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక.

*తిరుమలగిరి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని రజక సంఘం పట్టణ కమిటీ ఎన్నిక ఆదివారం గాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పులిమామిడి సోమ న్నఉపాధ్యక్షుడిగా ఆమనగంటి సత్యం, ప్రధాన కార్యదర్శిగా పులిమామిడి బిక్షం కోశాధికారిగా పులిమామిడి పరుశురాం గౌరవ అధ్యక్షునిగా పులిమామిడి మల్లయ్య సలహాదారులుగా పులిమామిడి యాకయ్య మరియు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. రజక సంఘం అభివృద్ధికి మీ అంత సహకారం వారు కోరారు నూతన అధ్యక్షులు సోమన్న మాట్లాడుతూ రజక సం ఘం బలోపేతానికి తన వంతు కృ షి చేస్తానని ఆయన తెలి పారు సం ఘం సభ్యులు అందుబాటులో ఉంది ఏ సభ్యులకు ఆపద వచ్చిన పొందుతారని ఆయన తెలిపారు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలి పారు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపాలిటీ రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు







# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

*రామన్నపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*



మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నిరుపేద మహిళ చిప్పలపల్లి రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి ఆదివారం మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం తక్షణ సహాయం కింద రాములమ్మ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, గ్రామ అధ్యక్షులు చిప్పలపల్లి ఉపేందర్, చిప్పలపల్లి కుమార్, నోముల విష్ణు, నోముల కృష్ణ, నోముల నర్సింహా, ముత్యాల శివ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మొండి చేయి చూపిన కేంద్ర బడ్జెట్

*గుండాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర సర్కారు బడ్జెటులో మొండి చేయి చూపిందని సిపియంజిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆదివారం గుండాలలో సిపియం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లడుతూ శనివారం పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 20252026 వార్షిక బడ్జెటులో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా, హైదరాబాదులో మెట్రో రైల్వే లైన్ల విస్తరణ, కాజీపేట రైల్వే కోచ్, బయ్యారంలో ఇనుము ఉక్కు కార్మాగారం, వరంగల్ టెక్స్ టైల్ పార్కు, ఆదిలాబాదులో సిమెంటు ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సటీ ఏర్పాటు, బీబీనగర్ నిమ్స్ హాస్పిటల్ మొదలైన తెలుగు రాష్ట్రాల విభజన హామీల అమలుకు గత పది సంవత్సరాల నుండి ప్రత్యేక నిధులను విడుదల చేయడం లేదన్నారు. ఇటీవల తెలంగాణాలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజేపికి 35 శాతంఓట్లు వేసి 8మంది పార్లమెంటు సభ్యులు గెలిచారని, ఇద్దరు కేంద్ర మంత్రివర్గంలో ఉన్నప్పటికీ నిధులు రాబట్టలేకపోయారని విమర్శించారు. బడ్జెట్ పూర్తిగా సంపన్న వర్గాలు కార్పొరేట్లకు రాయితీలు కల్పిస్తూ పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్దిని విస్మరించిందన్నా రు. ఈ కార్యక్రమంలో పెద్ద పడిశాల గ్రామ మాజీ ఉప సర్పంచ్ పోతరబోయిన అంజయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులుయండి. ఖలీల్, మల్లెబోయిన బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు

*రామన్నపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*



మండలంలోని ఉత్తటూరు గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్రికెట్ పోటీల్లో ఆదివారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోతులూరి మత్స్యగిరి మేడి వెంకటయ్య ను విజేతలకు బహుమతులను అందజేశారు. మొదటి విజేతగా ఫైటర్స్ 11 కెప్టెన్ మేడి మల్లేష్ ద్వితీయ విజేతగా కిట్టు 11 కెప్టెన్ భైరబోయిన గోపాలకృష్ణ లకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో మేడి నరసింహ గడ్డమీది రాంబాబు మేడిరాజు కోల నరేష్ గడ్డమీది రమేష్ అశోక్ మచ్చగిరి ఉయ్యాల రాకేష్ మెరుగు మహేష్ తదితరులు పాల్గొన్నారు

# అరుణోదయ సంఘాల విలీన సభను జయప్రదం చేయండి



నూతనకల్.. ఫిబ్రవరి 2 ప్రభాతవార్త..

తెలంగాణ రాష్ట్రంలో 2013లో రెండుగా చీలిపోయిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తిరిగి ఈనెల 5వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో విలీనం కానున్న నేపథ్యంలో విలీన సభ తిరుమల గ్రాండ్ లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు దీనికి పెద్ద ఎత్తున కవులు,కళాకారులు, సాంస్కృతిక కార్యకర్తలు హాజరుకావాలని ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య కోరారు.ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అరుణోద్బయ విలీన సభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ దేశంలో భూస్వామ్య, పాశ్చాత్య సంస్కృతి విచ్చలవిడిగా విద్యార్థి, యువత, ప్రజలపై తీవ్రంగా దాడి చేస్తుందని ఈ నేపథ్యంలో రెండు అరుణోదయ సంస్థలు విలీనం కావడం సాంస్కృతిక ఉద్యమానికి తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ప్రజల ఆట,పాటలను, సాంస్కృతిక కార్యక్రమాలను కార్పొరేట్ మీడియా కైవాసం చేసుకుని లాభార్జనే ద్యేయంగా, మనుషుల మెదళ్ళ పై సాంస్కృతిక దాడి కొనసాగుతుందని దీనికి సామాన్యులు బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో సామాజిక విలువలను పెంపొందించే ప్రజా సంస్కృతిని ప్రోత్సహిస్తూ అరుణోదయ సంస్థలు సాంస్కృతిక ఉద్యమాన్ని కొనసాగించాలని అన్నారు. సూర్యాపేటలో జరిగే విలీన సభకు ప్రొఫెసర్ కాసిం సార్ హాజరుకానున్నారని దీనికి పట్టణంలోని విద్యార్థులు, యువకులు,మేధావులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం శ్రీను,పాల్వాయి బుచ్చయ్య, వెంకన్న,నాగమల్లు,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట ఉత్సవాలు



ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

సూర్యాపేట నూతన వ్యవసాయ మార్కెట్ నందు గల శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం నందు ధ్వజస్తంభ ప్రతిష్ఠ, సుబ్రహ్మణ్య, ద్వారపాలకుల ప్రతిష్ఠ ఉత్సవాలు రెండవ రోజున భక్తిశ్రద్ధలతో, కన్నుల పండుగగా నిర్వహించారు. జీవ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం బ్రహ్మశ్రీ ఇరువంటి వెంకటరమణ శర్మ, సత్యనారాయణ శర్మ, కిషోర్ శర్మ కిషన్ శర్మ , ఆలయ ప్రధాన అర్చకులు ఇల్లందుల చంద్రశేఖర శర్మ లచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. రెండవ రోజున ఆదివారం ఉదయం గణపతి పూజ, కర్మణః పుణ్యావాచనం, గోపూజ, మూలమంత్రానుష్ఠానములు, సప్తశతి పారాయణలు, రుద్రాభిషేకం, లక్షణోర్ధారణ, పంచగవ్యాభిషేకములు, పంచామృత అభిషేకములు, జలాభిషేకములు, ప్రభూతబలి, మూల మంత్రానుష్టమలు, చండిసప్తశతిహవనం, రుద్రహవనం, మూలమంత్రాది హోమములు, ధాన్య పుష్ప శయ్యాది వాసములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ధ్వజస్తంభానికి జలాభిషేకములు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు ఉప్పల సత్యనారాయణ, కార్యదర్శి మిర్యాల కొండలరావు, కోశాధికారి ముప్పారు బాబురావు, టీవీ సాగర్ ,ముప్పారం నాగేశ్వరరావు, బజ్జూరి శ్రీనివాస్, చల్లా సత్యనారాయణ, మాడుగుల నవీన్ కుమార్, పాలవరపు శ్రీనివాస్, ఇమ్మడి శెట్టి అయ్యప్ప, నోముల శ్రవణ్ కుమార్ వీరబోయిన వెంకటేశ్వర్లు, కూతురు శ్రీనివాస్, పోశం వెంకటేశ్వర్లు, మహేందర్, కక్కిరేణి చంద్రశేఖర్ కర్నాటి నాగేశ్వరరావు, బోనాల నాగరాజు, వెన్న సురేష్, బూడిద శ్రీశైలం, గొట్టిముక్కుల రవికుమార్, శ్రీరంగం శ్రీనివాస్ మోషెట్టి శ్రీనివాస్, బజ్జూరి దయాకర్ పైడిమర్రి రమేష్ మొరిశెట్టి వెంకటేశ్వర్లు, మాధవరావు, కందిమల్ల సత్యనారాయణ, కోమల్లపల్లి శ్రీనివాస్, చల్ల వెంకన్న, ఈగ సంపత్, గుండా శ్రీధర్, బాంబుల శరత్ సింగ్, వనమా శ్రీనివాస్, గజ్జి కృష్ణయ్య, మెంతబోయిన లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగ రిమాండ్

నాగారం ఫిబ్రవరి 2ప్రభాతవార్త,



బైక్ దొంగతనం చేసిన వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్సై ఐలయ్య తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 9 2024 రోజున నాగారం గ్రమస్తుడు ఓర్సు అశోక్ తండ్రి వెంకన్న కు చెందిన రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ ను సూర్యాపేట కు చెందిన అబ్బగాని శ్రీమాన్ తండ్రి నాగరాజు వయస్సు ఇరువై సంవత్సరములు కులము ముదిరాజ్ అను వ్యక్తి బైక్ దొంగిలించినట్లు గుర్తించిన పోలీసులు బైక్ ను రికవరీ చేసుకొని నిందితున్ని అరెస్టు చేసి కేసు నమోదు చేసి కోర్టు లో హాజరు పరిచి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు

## ప్రమాదానికి దారి ...దమ్మపేట,

ఏజెన్సీ,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

:మండల పరిధిలోని మల్కారందమ్మపేట రోడ్డు గత సంవత్సరం కురిసిన భారీ వర్షానికి రోడ్డుకు ఒకవైపు సైడ్ బరమ్స్ పూర్తిగా కోతకు గురైంది. సైడ్ బరమ్స్ కోతకు గురికావడంతో వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు.మండల కేంద్రానికి ప్రధాన రహదారి కావడంతో నిత్యం వాహనదారులు తిరుగుతుంటారు. కోతకు గురైన సైడ్ బరమ్స్ మరమ్మతులు సంబంధిత శాఖ అధికారులు చేపట్టకపోవడంతో ఈ రహదారిపై ప్రయాణం భయానకంగా మారిందని ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడం, గాయాలు పాలవడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. సంవత్సరకాలం గడుస్తున్న సంబంధిత శాఖ అధికారులు మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టేలా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధికారులను ఆదేశించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా మండలి చైర్మన్ గుత్తా పుట్టినరోజు వేడుకలు

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



:తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు తన స్వగ్రామమైన చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కేకును నాయకులు కట్ చేసి పంచి పెట్టారు. లాంగ్ లీవ్ గుత్తా సర్ అంటూ నినాదాలు చేస్తూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు నూరేళ్లు జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రాభివృద్ధిలో, ప్రజాపాలనలో భాగస్వామ్యం అయ్యేందుకు ప్రజలకు మరిన్ని సేవలను అందించేందుకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు ప్రసాదించాలని వేడుకున్నారు. అనంతరం గ్రామస్తులకు, కార్యకర్తలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్, కురుపటి లింగయ్య, నాయకులు జనపాల శ్రీను, పాకాల దినేష్, మర్రి రమేష్, గుత్తా రవీందర్ రెడ్డి, పందుల గోపాల్, మేడబోయిన శ్రీను, బోయ స్వామి, వెలిమినేటి హరిప్రసాద్ రెడ్డి, నడిమిపల్లి నర్సింహా, వేముల లింగయ్య, మందుగుల కుమార్, మాదగోని నరేష్, జనపాల రాము, కోరబోయిన విజయ్, జిట్టగోని నరేష్, పాకాల అయిలయ్య, కోరబోయిన లక్ష్మయ్య, కోనేటి నర్సింహ తదితరులు పాల్గొన్నారు




## దేవరి లచ్చమ్మ కుటుంబానికి ఆర్థిక సాయ

తిరుమలగిరి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామం లో దేవరీ లచ్చుమ్మ గత వారం రోజుల క్రితం మరణించారు . తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశాల మేరకు,వారి కుటుంబంన్ని పరామర్శించి వారికి కాంగ్రెస్ నాయకులు కుంభం సతీష్ గౌడ్ 5000వెల రూపాయలు 50కేజీల బియ్యం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్లముల యాకన్నా , మాజీ వర్డ్ మెంబర్ మొరిగాల వెంకన్న (రవ్వలడ్డు ) కాంగ్రెస్ నాయకులు మొగిలి రవి జెరూపొతుల రమేష్ గౌడ్, శీరీ. యాకుబ్ పాషా ఆకుల రమేష్ గౌడ్ కుంభం యాకన్నా దేవరీ సతీష్ దేవరీ నర్సింహా మొరిగాల కృష్ణ గౌడ్ కుంభం మహేష్ గౌడ్, వెంకటేష్ మొగిలి సోమయ్య బత్తిని చంద్రయ్య వారి కుటుంబం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మిర్యాలగూడెం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్జున్ ని కలిసిన మండల నాయకులు

.నూతనకల్.. ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.



.వరంగల్ లో జరుగుతున్న బీసీ గర్జన సభకు బయలుదేరి వెళుతున్న మిర్యాలగూడెం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్జున్ ని ఆదివారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్ బంటు బద్రి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ,బొడ్డుపల్లి అంజయ్య,జటంగి గణేష్ యాదవ్,తండు శ్రీను ,బంటు క్రాంతి కుమార్,పాల్వాయి నాగరాజు, జహంగీర్,దేవరకొండ సాయి,భాను,బొల్లెపల్లి సాయి,రమేష్,గణేష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వేల గొంతుకలు లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మోతె.. ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.



.ఫిబ్రవరి 07న హైద్రాబాద్ లో ఎమ్మార్పీఎస్ అదినేత మాన్యశ్రీ కృష్ణమాదిగ సారధ్యంలో జరిగే వేల గొంతుకలు.. లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంజేఎఫ్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు కాంపాటి వెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుప్రీమ్ కోర్టు ఎస్సీ ఏ బిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పును ఇవ్వడంతో తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి వర్గీకరణ చేయాలన్నారు.

# బడ్జెట్ లో విద్యా రంగానికి కేటాయింపులు ఏవి..?

అంకెల గారడి తో మాయ చేసి చూపించారు

బిఎస్పీ మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త**

కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేలా ఉందని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్ చారి విమర్శించారు.బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ విద్యా రంగానికి కేంద్ర బడ్జెట్ లో 10 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 2.53 శాతం మాత్రమే నిధులు కేటాయించి చేతులు దులుపు కున్నారని విమర్శించారు.బీజేపి అధికారం లోకి వస్తే ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీని ఎక్కడా ప్రస్తావించలేదని రాష్ట్రంలో బీజేపీ కి 8 మంది ఎంపీలు ఉన్నా నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.పునర్విభజన చట్టంలో పొందు పరిచిన హామీల ప్రస్తావన లేదన్నారు.ట్రైబల్ యూని వర్సిటీకి బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు, ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద యెత్తున నిధులు కేటాయించి ఎన్నికలు లేని రాష్ట్రాలకు మొండి చెయ్యి చూపడం సరైంది కాదన్నారు.తెలంగాణాకు తీవ్ర అన్యాయం చేసిన బడ్జెట్ సంక్షేమానికి కేవలం 1.2 శాతం మాత్రమే నిధులు కేటా యించడం వల్ల సంక్షేమ రంగాన్ని పూర్తిగా



నిర్వీర్యం చేశారని ఆరోపించారు బడ్జెట్ దేశ ప్రజలను అంకెల గారడీతో మాయ చేసి చూపించారని ఆశల పల్లకిలో ఊరేగించి ఉసురు మనిపించారని బడ్జెట్ పెంచి చూపించినప్పటికీ లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు చూపటం దిగజారిన దేశ ఆర్థిక పరిస్థితి నిదర్శనంగా కనిపిస్తుందన్నారు. పేదరికం నుండి 25 కోట్ల మందిని బయటకు తీసుకొస్తే ఆకలి సూచికలో ప్రపంచంలో 102 స్థానం నుంచి 150 స్థానానికి ఎలా దిగజారిందో ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్ చెప్పాలన్న ఆయన తగ్గనున్న తలసరి ఆదాయం దేనికి సంకేతం అర్థం చేసు కోవచ్చన్నారు. దేశంలో 30 కోట్ల మంది యువత నిరాశ నిసురుహల్లో ఉన్నారని వారి ఉపాధి కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు చెప్పలేదని దేశవ్యాప్తంగా దరిద్రపు రేఖకు దిగువన ఉన్న కోట్లాదిమంది ప్రజలు నేటికీ కనీస సౌకర్యాలు కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు .పేద ప్రజల కష్టార్జితం ద్వారా సంపాదించిన దేశ సంపదను మోదీ ప్రభుత్వం సంపన్నులకు కార్పొరేట్లు కట్టబెట్టి ఉంది 11 సంవత్సరాల పాలనలో పేదల సంక్షేమంపై శీతకన్ను విద్య , వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది వేతన సంఘటిత అసంఘిక కార్మిక వర్గానికి తీవ్ర నిరాశ మిలిగిందన్నారు. అవినీతిని నిరోధించమని చెబుతున్నప్పటికీ దేశంలో ప్రభుత్వ గుణంకాలు అవినీతిని పెరిగిందని సూచిస్తున్నా యని బిజెపి పాలన దేశాన్ని దివాలా తీయించిన యుగమని అభివర్ణించారు. ఈ బడ్జెట్ దేశ ప్రజలను నిరాశ పరిచిందని బిజెపి పాలనలో ప్రభుత్వం ప్రమాదం తో పాటు దేశం దివాల తీస్తుందని ఆయన వ్యాఖ్యానించారు .రాష్ట్రానికి నిధులు తేవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫల మైందని బిఆర్ఎస్ బిజెపితో లోపాయకారి ఒప్పందంకుదుర్చుకుందని ఆయన మండిపడ్డారు.

# వేతన జీవులకు బడ్జెట్లో గుడ్ న్యూస్

రూ.12 లక్షల వరకు నో టాక్స్

ప్రభుత్వ ఉద్యోగులకు కొంతమేరకు ఊరట

టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలురాజు

**ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 26 బడ్జెట్, మధ్యతరగతి వేతన జీవులకు గుడ్ న్యూస్ గా భావించ వచ్చని టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు తన అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రూపాయలు 12 లక్షల ఆదాయం వరకు ఎటువంటి పనులు చెల్లించాల్సిన అవసరం లేకుండా రిబేట్ ప్రకటించారని దీనితోపాటు కొంత ఆదాయపు పన్ను విధానంలో స్లాబులను మార్చారని దీనికి మరో రూపాలు 75000 స్టాండర్డ్ డిడక్షన్ కలిపితే రూపాయలు 12 లక్షల 75 వేల వరకు పన్ను ఉండదని రాజు తెలిపారు. అంతేకాక మధ్యతరగతి ఉద్యోగులకు మేలు చేసిన నిర్మల సీతారామన్ కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు టీఎన్జీవో యూనియన్ తరపున ఎన్నో సంవత్సరాలుగా కోరుతున్న ఆలయ పనులు రిపేట్లు నేడు కేంద్రం పెంచడం కొంత ఊరట నిచ్చే అంశం అని రాజు అన్నారు. తెలంగాణకు జాతీయ బిజినెస్ స్కూలు కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ లాంటి బడ్జెట్లో ఉంటే బాగుండేదని ఆయన పేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణపై వివక్ష కు నిరసనగా నేడు ములుగులో కాంగ్రెస్ పార్టీ ఆందోళన

కార్యక్రమం ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారి పిలుపు మేరకు 3వ తేదిన ఉదయం 11 గంటలకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై చూపిన వివక్షత కు నిరసనగా ములుగు జిల్లా కేంద్రములో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఆందోళన కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం తెలంగాణకు అన్నీ రంగాల్లోనూ తీరని అన్యాయం చేసింది. ఏ రంగానికి కూడా ఆశించిన మేర నిధులు కేటాయించకుండా వివక్ష



చూపించిందని ములుగులోని గిరిజన యూనివర్సిటీకి కేంద్ర బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు. రెండు బీప కోర్సులతో తాత్కాలిక భవనంలో నడుస్తున్న ఈ యూనివర్సిటీకి బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఆశించిన మేర తెలంగాణకు నిధులు కేటాయించలేదు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం పట్టించుకోలేదని ఇలా అనేక రకాలుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కు తీవ్ర అన్యాయం చేసిందని ఆయన అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆందోళన కార్యక్రమం విజయవంతం చేయాలి అని ఆయన పిలుపు ఇచ్చారు.

# సీతక్క కృషితోనే గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి

కాటాపురం కు తప్పిన రోడ్డు కష్టాలు,,

ఎనిమిది గ్రామాల ప్రజలకు ఈ రోడ్డు తోనే రవాణా సౌకర్యం

శతాబ్దాల కళనెవేరిన వేల

పదేండ్ల కాలం పాటు రోడ్డు సమస్య ఉండదు

**తాడ్వాయి ప్రభాతవార్త(ఫిబ్రవరి01)** మారుమూల గ్రామాలలో రోడ్డు సమస్య లేకుండా ఉండెందుకు మంత్రిసీతక్క ప్రత్యేక దృష్టిపెట్టారు. మండలం లోని పెద్దగ్రామం అయిన కాటాపురం కు చిరకాలంగా ఉన్నటువంటి కాటాపురం రోడ్డుసమస్య వెంటాడుతుంది. కాంగ్రెసు



నాయకులు మంత్రిదృష్టికి తీసుకెళ్లి ఈసమస్యను పరిష్కరించాలని చెప్పారు. ఈ కారమంలో ఈ గ్రామంతో చుట్టుపక్కల గ్రామాలకు తత్స బందాలు ఉన్నాయి. కాబట్టి కాటాపురం క్రాస్ నుంచి పాతబస్టాండు అవతలకు సి,సి రోడ్డును మంజూరి చేశారు. ఈక్రమంలో రోడ్డు నిర్మాణం కూడజరిగింది. రోడ్డుపనులు మాత్రంగానే ఉన్నాయని గ్రాస్తులు, చుటుపక్కల గ్రామాలప్రజలు కూడ హర్షంవ్యక్తం చేశారు. ప్రజలె కాకుండా ప్రజాప్రతి నిధులు,,మండలం అధికారులు సంతోషంవ్యక్తం చేస్తున్నారు. గతంలో ఆర్టీసి బస్సుపాత బస్టాండులో బస్సు తిరగడం గష్టంగా ఉండేది. ఇప్పుడు రెండు బస్సులు తిరిగేంత స్థలం ఉంది. వాహనాలు వెల్లేందుకు రోడ్డుసౌకర్యం బాగానే ఉందంటున్నారు. పశులను మేతకోసం ఇండ్లనుంచి బయటకు విడిసేటప్పుడు రోడ్డు ఇరుకుగా ఉండి, ఒకవైపున వాహనాలు, మరోకవైపున పశువులు ఇంకొకవైపున స్కూల్ సమయం అయిందని ఆదుర్దగా పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు బలే ఇబ్బందులు పడేది. ఇప్పుడురోడ్డు నిర్మాణం కావడం మూలంగా అందరికి ఇబ్బందులు తొలగాయి. మంత్రి సీతక్కకృషి గ్రామనాయకుల ప్రోత్సాహం, మండలనాయకులు కృసిపలించింది.

## ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్..

*ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త*

ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో జరుగబోయే వెయ్యి గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ మాదిగ పోరాట సమితి నాయకులు పిలుపునిచ్చారు. ఎస్సి మల్లి గూడెం గ్రామం లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు తోకల శివ ఆధ్వర్యంలో గోడ పత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎం ఎస్పీ వైస్ ప్రెసిడెంట్ వావిలాల సాంబశివరావు హాజరై మాట్లాడా రు.గత సంవత్సరం ఆగస్టు 1న సుప్రీం కోర్టు షెడ్యూల్ కులాల వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని తీర్పు ఇవ్వడం జరిగిందని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో అన్ని రాష్ట్రాల కంటే, షెడ్యూల్ కులాల వర్గీకరణ ముందు వరుసలో మాదిగ ఉప కులాల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపిందని పేర్కొన్నారు. షెడ్యూల్ కులాలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సంక్షేమ రంగాల్లో వారికి అండగా ఉంటామని తెలిపిన కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. వెంటనే ఏ బి సి డి లుగా వర్గీకరణ చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు తోకల శివ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు యాసం మహేష్, వేల్పుల మనోజ్, ఎమ్మార్పి ఎస్ సీనియర్ నాయకులు కోకిల మల్లికార్జున, చెన్నం వంశీ, కొగిల ప్రవీణ్, తిరుపతి, రాంబాబు,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## పంట పొలాలలో విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు తప్పవు

పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పంట పొలాలల్లో, అడవుల్లో విద్యుత్ తీగలు అమర్చితే మనుషులకు ప్రమాదాలు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆదివారం నాడు పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ ప్రకటనలో తెలిపారు. పసర ఎస్ ఐ పోలీస్ స్టేషన్లో పాత నేరస్తులను పిలిపించి అవగాహన కల్పించామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. వారిని ఉద్దేశించి ఎస్ ఐ మాట్లాడుతూ, కొందరు తమ పంట పొలాలకు రక్షణ నిమిత్తం మరియు మరి కొంత మంది వన్యప్రాణులను వేటాడుట కొరకు కరెంట్ తీగలు , ఉచ్చులు అమరుస్తున్నారు అని, వీటి వాళ్ళ మనుషుల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని , గతం లో పసర పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలోఇటువంటి సంఘటనలు సందర్భాలు ఉన్నాయని , రైతులు పంట రక్షణ కొరకు తమ పొలాల వద్ద కరెంట్ తీగలు పెట్టకూడదు అని , దీని కొరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలియచేసారు. ఇక మీదట ఎవరైనా ఇటువంటి పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని నిందితులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎవరైన కరెంటు వైర్లు,ఉచ్చులు పెట్టినచో పసర పోలీస్ వారికి సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్ ఐ అచ్చ కమలాకర్ కోరారు.

# ఉచిత ఆర్థో జనరల్ మెగా వైద్య శిబిరం..





**250 మందికి వైద్య పరీక్షలు..**
**మందులు ఉచితంగా పంపిణీ..**

**ఏటూరునాగారం రూరల్ జనవరి 02, ప్రభాతవార్త :** ఉచిత వైద్య శిబిరంలో 250 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి,1,50,000 రూ విలువగల మందులను ఉచితంగా అందించడం జరిగింది. ఏటూరునాగారం పోలీస్ మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం ఏటురునాగారం వారి సౌజన్యం తో, న్యూ వన్ అపోలో హాస్పిటల్ ఏటూరునాగారం మరియు దాత్రి ఆర్థోపెడిక్ సైక్రియాట్రి హాస్పిటల్ వరంగల్ వారి సహకారంతో ఉచిత ఆర్థో జనరల్ మెగా వైద్య ఉచిత శిబిరం, ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం ను సంయుక్తంగా ఏటూరునాగారం గ్రామీణ ప్రాంతంలో ఆదివారం షిరిడి సాయిబాబా దేవాలయం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరం ను స్థానిక పోలీస్ అధికారులు, ఆలయ కమిటీ చైర్మన్, వైద్యాధికారులు, ఆలయ సిబ్బంది వైద్య శిబిరం ను ప్రారంభించారు. పేద మధ్య తరగతి వర్గాలు ఎక్కువగా ఉన్న మారుమూల ఏజెన్సీ గ్రామీణ ప్రాంతం ఏటురునాగారం లో అధునాతన వైద్యాన్ని అందుబాటులోకి గ్రామీణ ప్రజల కోసం తీసుకురావడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో కార్పొరేట్ ఆసుపత్రిలో లభించే వైద్య పరీక్షలను అందుబాటులోకి ఉచితంగా తీసుకొచ్చి పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అంద జేయడం జరిగింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య నిపుణులు, వైద్యాధికారులు, సిబ్బంది గ్రామీణ ప్రాంతాలకు వచ్చి సేవ చేయడం నిజం గా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం మొదలైన రంగాలలో ప్రాధాన్యమిచ్చి ఆదర్శ ఆరోగ్యవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దడం కోసం అందరం సంయుక్తంగా కృషి చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం స్థానిక ఎస్సై తాజుద్దీన్, షిరిడి సాయిబాబా ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, వైద్య నిపుణులు డాక్టర్ అంబటి అజయ్ కుమార్, ఎముకలు కీళ్ల మరియు వెన్నుముక వైద్య నిపుణులు డాక్టర్ నమ్రత దేవులపల్లి, నరములు మరియు మానసిక వైద్య నిపుణులు డాక్టర్ డి రామారావు ఎంబీబీఎస్, ఎండి, బీపీ షుగర్ అస్తమా జనరల్ వైద్య నిపుణులు వైద్యశాల మేనేజర్ అనిల్ రాజు, సిబ్బంది వెంకటేష్, నికిత, రమేష్, రాకేష్, అంకిత, సృజన్ మరియు ఆలయ కమిటీ చిందుకూరి వెంకటరావు, బచ్చు సతీష్ కుమార్, కదివేండి నర్సింహా చారి, ఎగ్గడి జగదీశ్, గౌరయ్య ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్లకు దోచిపెట్టె బడ్జెట్

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా ఉందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి విమర్శించారు. ఆదివారం సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పసర పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వెంకటరెడ్డి హాజరై బడ్జెట్ పై మాట్లాడారు. రైతు వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు .రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్న ఇంతవరకు బడ్జెట్లో ఊసలేదని విమర్శించారు. భీమ రంగంలోపటికీ 100 విదేశీ పెట్టబడులను ఆహ్వానించడం ద్వారా ఎల్ఐసి లాంటి భీమ సంస్థలు నష్టపోతాయని ఇది దేశ ప్రజలకి తీరని నష్టమని అన్నారు. 50 లక్షల కోట్ల బడ్జెట్లో అత్యధిక భాగం కార్పొరేట్లకు అను కూలంగా ఉందని విద్య ఉపాధి అవకాశాలకు సరైన నిధులు కేటాయింపు లేదని దేశం వృద్ధి చెందాలంటే ఎనిమిది శాతం జీడీపీ సాధించినప్పుడు మాత్రమే అభివృద్ధిలో కొనసాగుతుందని అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచే విధంగా బడ్జెట్ లేదని ద్రవ్యోల్బణం పెరిగి సామాన్యుడిపై ప్రత్యక్ష పరోక్ష బారాలు పడి ధరలు ఆకాశానంటే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ బిజెపి నుండి 8 మంది పార్లమెంటు సభ్యులు ఉన్న తెలంగాణ రాష్ట్రానికి ఒరిగేది ఏమీ లేదని బీహార్ బడ్జెట్ గా ఉందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్ కు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు. మండల కమిటీ నాయకులు గుండు రామస్వామి , కొట్టే కృష్ణారావు, అంబాల పోషాలు, మంచాల కవిత, శాఖ కార్యదర్శి శ్రీరామోజు సువర్ణ, సామ మహేష్, చల్ల పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**మేడారం వచ్చే వాహనదారులకు అవగాహన కల్పించిన పసర ఎస్ ఐ**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలో 163 వ జాతీయ రహదారీపసర పోలీస్ స్టేషన్ పరిధిలోపసర చౌరస్తా లో ఆదివారం సాయంత్రం నాడు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించినారు. మేడారం వచ్చే వాహన దారులకు అవగాహన కల్పించి ఈ సందర్భంగా ఎస్సై అచ్చు కమలాకర్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడుపితే, జరగరానిది ఏదైనా జరిగితే మనల్ని నమ్ముకున్న కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఎదురవుతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని, వాటిని దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడిపే ముందు పళ్ళు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని ఆయన వాహనదారులకు సూచించి నారు. మేడారంకు వెళ్లి వచ్చే భక్తులు వాహనాలు తమ పరిధిలో నడపాలని అధిక స్పీడుతో వెళ్లారాదని నిర్దేశించిన మార్గాల గుండా వారి గమ్యాలకు నెమ్మదిగా చేరుకోవాలని భక్తులకు సూచించినారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్నికి భూక్య సుమలత ఆర్థిక సాయం



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మండల అధ్యక్షులు వెంకటకృష్ణ సూచనల మేరకు, పసర నాగారం చెందిన తోకల రాము అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఆదివారం నాడు భూక్య సుమలత పరామర్శించి 2000. వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్నివేళలా అండగా ఉంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు లింగారెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్,గ్రామ ఉపాధ్యక్షులు పంగ శ్రీను , వేల్పుల సాంబయ్య, తిక్క దుర్గారావు , గాజుల కిరణ్ , తోకల రాంబాబు ,గాజుల సతీష్ ,రాంప్రసాద్, రామకృష్ణ, మడిపల్లి పోశాలు, తదితరులు పాల్గొన్నారు.

# పాత రెజిమ్ కు ఉద్వాసన పలికే బడ్జెట్

బోనకల్. ప్రభాతవార్త

,,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పాత రెజిమ్ కు ఉద్వాసన పలికే విధంగా ఉందని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ అన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ కొత్త టాక్స్ స్లాబ్ విధానం ప్రకారం 12 లక్షల వరకు ఆదాయ పన్ను చెల్లించవలసిన అవసరం లేదని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించారు.

# మిని జాతర నిర్వహణకు రంగంసిద్ధం

**ముమ్మరంగా జంపన్నవాగలో పనులు**
**అందు బాటులోకి రోడ్ల మరమత్తులు**
**సమాయత్తంగా సమ్మక్కసారలమ్మ పూజారులు.**
**మేడారంలో పోటెత్తినభక్తులు**



**తాడ్వాయిప్రభాతవార్త(ఫిబ్రవరి02)** మినిజాతరకు రంగం సిద్ధ మవుతుంది.ఫిబ్రవరి తేదీ 12,,1314 15 మాఘశుద్ధపౌర్ణమి ని పురస్కరించుకొని పూజారులు గ్రామాల్లోని ఆలయాలను శుద్ధి కార్య క్రమాలకు సన్నద్ధం అవుతున్నారు. ఈక్రమంలో భక్తులు చత్తీష్ గడ్, మహరాష్ట్ర,మద్యప్రదేశ్, పొరుగు దేశాల నుంది వేలాదిగా ఆదివారం తరలివచ్చారు. గద్దెలు భక్తులతో పోటెత్తి పోయాయి. ఇసుక పోస్తారాలని విదంగా ఉన్నాయి అర్చిగేటు ముందునుంచి గద్దెలదాక భక్తులు కిటకిట లాడిపోయారు. జంపన్నవాగులో నల్లాలకింద పుణ్యస్నానాలను ఆచరించారు. నల్లాల పనులు కూడ ముమ్మరంగా చేస్తున్నారు. బుధవారం రోజుకు అందుబాటులోకి వచ్చేఅవకాశం ఉందంటున్నారు నీటిపారుదల అధికారులు కూడ ఊపిరి పీల్చుకున్నారు. మినిజాతర ఎనిమిదిరోజులే మిగిలింది. అధికారులకు చమటలు పట్టాయి. తాగు నీటిపనులు అందుబాటులోకి వచ్చాయి నీటిని భక్తులు తాగిదాహం తీర్చు కుంటున్నారు. పోలీసులు జాతర పరీసరాలను తమఅదుపులోకి తీసుకున్నారు. ఊరిలోని బొడ్రాయి, ఐటిడీఏ క్యాంపుకార్యాలయం, జంపన్నవాగు, ఊరట్టంక్రాస్, చింతల్ నార్లాపురం, ఆర్టీసి వైజంక్షన్ ఏరియాలలో భద్రతాచర్యలు చేపట్టారు. భక్తుల వాహనాలను రోడ్లమీద నిల్వలేకుండా పార్కింగుస్థలాలకు పంపించారు. మేడారంలోని జాతరపరిసరాలలో ముమ్మరంగా పనులజాతరను తలపిస్తుంది. అటవీశాఖ, ఆర్టీసి మినహా మిగతాశాఖల పనులన్నీ దగ్గరపడ్డట్టు తెలుస్తుంది. విద్యుత్ శాఖ, తాగునీటిపనులు ఎండోమెంట్ పనులు ముందస్తుగా పూర్తయినాయి. ఇంకామినిజాతర ఎనిమిది రోజులె ఉన్నప్పటికి భక్తులు ముందస్తుగా మొక్కులు ఇస్తున్నారు. జాతరకు మళ్లీవస్తుంటారు. ఐటిడీఏ అధికారులు మాత్రంకన్నెత్తి చూడక పోవడం నిర్లక్షానికి నదర్సణంగా తెలుస్తుంది.

# లక్ష డప్పులు వెయ్యి గొంతులు పోస్టర్ ఆవిష్కరణ

మల్యాల, ప్రభాతవార్త



ఈనెల 7న హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో తలపెట్టిన లక్ష డప్పులు,,,, వేయి గొంతులు,,, కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం మల్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు పోస్టర్ ని ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నలవాల సంజీవ్ మాజీ అధ్యక్షులు మల్యాల ఈశ్వర్ మునుగోరి లక్ష్మణ్, మునుగూ రిశంకర్, తడగొండ శీను, విజేందర్, సంజీవ్ ,అడువాల సురేష్, గంగార్నా,శ్రీనివాస్ పాల్గొన్నారు

# కార్పోరేట్లకు అనుకూలమైన కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకించండి

*బీబీనగర్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):*

పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్నదని, బడ్జెట్ ను సర్వత్రా వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి రోడ్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు, ధనవంతులకు అనుకూలంగా ఉన్నదని అన్నారు. సామాన్య ప్రజలపై భారాలు వేసేదిగా ఉన్నదన్నారు. వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి, విద్య, వైద్య రంగాలకు, సూక్ష్మ పరిశ్రమలకు కేటాయింపులు తగ్గించారని అన్నారు. అనేక సంక్షేమ పథకాలకు సబ్సిడీలు తగ్గించారని తెలిపారు. రానున్న కాలంలో సామాన్య ప్రజలపై మరిన్ని బారాలు పడనున్నాయని చెప్పారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ప్రభుత్వం పునసమీక్షించి ప్రాధాన్యత



రంగాలకు నిధుల కేటాయింపులు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు కందాడి దేవేందర్ రెడ్డి, ఒవల్దాస్ సతీష్, నోముల ఎల్లారెడ్డి, ఒవల్దాస్ మణికుమార్, పొన్నాల నవీన్, చెంచల సురేందర్, ఆడపెల్లి జంగయ్య, పెరుమాండ్ల స్వామి, బండారు భగత్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల నిరస న బడ్జెట్ పత్రాల దగ్ధం

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త*

:కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 50, 65,345 లక్షలకోట్ల బడ్జెట్ లో గ్రామీణ పేదలకు, కార్మికులకు, కర్షకులకు, వ్యవసాయ కూలీలకు, మహిళలకు, వృత్తిదారులకు, విద్యకు, వైద్యానికి, సంక్షేమానికి రాయితీలను తగ్గించి బడా కార్పొరేట్లకు రాయితీలను ఇచ్చిందని ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియు, ఐద్వా,గొర్ల మేకల పెంపకదారుల సంఘం, ఎస్ఎఫ్ఐ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శులు కొండమడుగు నర్సింహ్మ, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, బట్టుపల్లి అనురాధ, మధ్య పురం రాజు, లావుడియా రాజు, వీర్లపల్లి ముత్యాలు పిలుపునిచ్చినారు. ఆదివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక భువనగిరి పట్టణంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల సభ్యులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి ఉపయోగపడే అన్ని రంగాలకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ ప్రజల యొక్క జీవన విధానాన్ని దెబ్బతీసిందని ఆరోపించారు. గ్రామీణ ఉపాధి హామీ పనికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లను మాత్రమే బడ్జెట్లో చూపిందని, ఆహార భద్రతకు పెద్ద ఎత్తున కోత విధించిందని గత సంవత్సరం బడ్జెట్లో 2.75 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్లో 2.4 కోట్లకు కుదించింద అన్నారు. ఇది దేశంలో ఉన్న 24 కోట్ల రేషన్ కార్డుల లబ్ధిదారులకు కోలుకోలేని దెబ్బ



తగిలిందని ఆవేదన వెలిబుచ్చారు. యూరియా సబ్సిడీని గత బడ్జెట్లో 1.19 లక్షల కోట్లు కేటాయించిన ప్రభుత్వం 1.18 లక్షల కోట్లకు కుదించిందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇండ్ల నిర్మాణం చేయడానికి గత బడ్జెట్లో 54,500 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 32,486 కోట్లకు కుదించిందని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కేటాయింపులు సంక్షేమ విద్యార్థుల స్కాలర్షిప్ల , ఫీజు రియంబర్స్మెంట్, సామాజిక పింఛన్లు అంగన్వాడీ కేంద్రాలకు నిధుల కేటాయింపు వంటి వాటి ఊసే లేదని, గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరాకు గత బడ్జెట్లో 70 వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఈసారి 67 వేల కోట్లకు కుదించిందని, మరొక పక్క ప్రభుత్వ భూములు అమ్మకం ద్వారా 10 లక్షల కోట్లను ఆదాయం సమకూర్చుకుంటామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించడం ఆందోళన కలిగించే అంశమని తక్షణమే ఈ ప్రతిపాదనలను వెనక్కి తీసుకొని, సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా రామచంద్రామృతం వేడుకలు.

*.. ఆలేరు ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త*



ఆలేరు పట్టణంలో కవి సౌజన్య, వ్యాసాల వ్యాసుడు, మహోపాధ్యాయ, డాక్టర్ లింగంపల్లి రామచంద్రం సుజాత దంపతుల , 80 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రామచంద్రామృతం, అభినందన సంచిక ఆవిష్కరణ మరియు గురు సత్కారం, వేడుకలు ఏ ఎన్ ఆర్ గార్డెన్ లో పూర్వ విద్యార్థుల సమక్షంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ కు ముఖ్య అతిథులుగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కుడుదల నగేష్, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు నందిని సిద్దారెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి మరియు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏకశిలా స్కూల్ విద్యార్థులు స్వాగత నృత్య ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆలేరు నియోజకవర్గం నుండి ఎంతోమంది మేధావులను, కళాకారులను, తయారుచేసిన డాక్టర్ లింగంపల్లి రామచంద్రం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దంపతులకు మెమోటో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ పోరెడ్డి రంగయ్య,రాజమల్లయ్య, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, తుంగ కుమార్, దుసరి మురళి, ఆంజనేయులు,కలకుంట్ల లోకేష్, సంపత్, అంగడి ఆంజనేయులు, మల్లెల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పోత్నక్ రోజాకి నివాళులర్పించిన ముఖ్య నాయకులు

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త*

:పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి రోజా ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన విషయం విధితమే ఆదివారం పట్టణ కేంద్రంలోని వైయస్సార్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన నివాళి, శాంతి భోజనాల కార్యక్రమంలో పలు పార్టీల ముఖ్య నాయకులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు అండం సంజీవరెడ్డి, ముఖ్యమంత్రి పిఆర్ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డి, మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి, బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి పి యాదయ్య, మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ గడ్డం విజయ భార్గవ్ లు పాల్గొని పోత్నక్ రోజా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ గారు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేష్ గారు, మాజీ చైర్మన్ శ్రీ జడల అమరేందర్ గౌడ్ గారు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, డి రాములు, సిపిఎం రాష్ట్ర నాయకులు కల్లూరి మల్లేశం గారు, బట్టుపల్లి అనురాధ, మాయ కృష్ణ, సిపిఐ నాయకులు ఎండి ఇమాన్ ఏశాల అశోక్, ఉప్పల ఉదయ్ ,దళిత సంఘం నాయకులు బట్టు రామచంద్రయ్య , శివలింగం, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఇటుకల దేవేందర్ , దర్గాయి హరి ప్రసాద్,కొల్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎం అసోసియేషన్ అధ్యక్షునిగా సోమ నరేందర్ ఎన్నిక.

*మోత్కూర్ ,ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త.*



మోత్కూర్, ఆత్మకూరు, గుండాల, అడ్డగుడూర్,మండలాల లారీ ,డీసీమ్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా సోమ నరేందర్ గుప్తా, గౌరవ అధ్యక్షులు ఎండి. పక్కీరహ్మద్,మునీరోద్దీన్, ప్రధాన కార్యదర్శి ఎండి. ఖలీల్,కోశాధికారి ఎస్ కె.సలా ం,ఉపా ధ్యక్షులు, టి.ఐలయ్య,, ఎండి. జానిపాషా, ఎండి.కయుమ్, ఎండి ఖదీర్, గౌరవ సలహాదారులు డి.నాగరాజు, ఎండి. అబ్బాస్,సహాయ కార్యదర్శి గా హెచ్. శ్రీనివాస చారి, ఎం. మహేష్ లు ఎన్నికైనారు

# కేంద్ర బడ్జెట్లో చేనేత రంగాన్ని విస్మరించిన మోడీ సర్కార్


*మోత్కూర్ ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త*

. కేంద్ర బడ్జెట్లో చేనేత రంగాన్ని పూర్తిగా విస్మరించి పద్మశాలిలకు తీవ్ర అన్యాయం చేసిందని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట్ నర్సు విమర్శించారు ఆదివారం మోత్కూర్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 202526 సంవత్సర బడ్జెట్ కేటాయింపుల్లో, కేంద్ర ఆర్థిక మంత్రి చేనేతకు మొండి చెయ్యి చూపిందని, టెక్స్ టైల్స్, చేనేతకు కలిపి మొత్తం 5,272 కోట్లు ప్రతిపాదించిన కేంద్ర ప్రభుత్వం, టెక్స్ టైల్స్ రంగానికి పెద్దపీట వేసి, అందులో చేనేత రంగానికి కేవలం 200 కోట్లు మాత్రమే కేటాంచి, చేనేత పరిశ్రమ సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. ఎక్కువ మంది చేనేత కార్మికులు చేనేత వృత్తిపై ఆదారపడి జీవిస్తున్నారని, చేనేత రంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో, పరిశ్రమ సంక్షోభంలో కూరుకపోయి కార్మికులు పనులు లేక రోడ్డున పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. ఎఈ కార్యక్రమంలో చేనేత నాయకులు జెల్ల నాందేవ్,చింతకింది సోమరాజు, జెల్ల సత్యనారాయణ, ఉన్నారు



# విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎంపిక

*నేరేడుచర్ల ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త*



పాలకవీడు ఉమ్మడి మండలం విశ్వబ్రాహ్మణ సంఘం ఆదివారం నేరేడుచర్లలో సమావేశమై నూతన కార్యవర్గాన్నిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దేవులపల్లి జనార్ధన చారి, ప్రధాన కార్యదర్శిగా వజ్రాల లింగాచారి, కోశాధికారి గా మదూరి కృష్ణమాచారి లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఎన్నికలకు సూరోజు సీతారాములు, ఆకారపు వెంకటేశ్వర్లు, తునికి పాటి జగన్నాథ చారి, కొత్తూరు వెంకటేశ్వర్లు,ఉరుమె శ్రీరామ్మూర్తి లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో మట్టపల్లి నిత్య అన్నదాన సత్రం అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య, మాజీ అధ్యక్షులు దేవులపల్లి శంకరాచారి, కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు లంకెలపల్లి శంకరాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు ఉద్దోజు పోతులూరి చారి, సూరోజు వెంకటేశ్వర్లు శ్రీనివాసచారి, తంగేళ్లపల్లి మట్టా చారి, నేమోజు శ్రీరాములు, సూరోజు బ్రహ్మచారి, ఉపేంద్ర చారి, ఫాలోజు రామాచారి, జానకి రామయ్య, పవన్, శ్రీపాదపు శ్రీనివాస్ చారి, సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.